18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
సోమవారం | 18 నవంబర్ 2024 | పేజీలు 12




అసోసియేషన్‌ను అడ్డం పెట్టుకొని చక్రం తిప్పిన ఆ ముగ్గురు అధికారులు...

డిఆర్ కాని డిఆర్‌గా ఆ సీనియర్ అసిస్టెంట్..!!

రిజిస్ట్రేషన్ శాఖలో హాట్ కేకుల్లా అమ్ముడు పోయిన స్థానాలు..

ఎన్నో అవకతవకలు.. అవినీతి అక్రమాలకు కేరాఫ్ గా నిలుస్తున్న అనంతపురం రిజిస్ట్రేషన్ శాఖలో తాజాగా వెలుగు చూసిన మరో బాగోతం సంచలనం కాబోతోంది. స్కానింగ్ స్కాం గురించి ఇప్పటివరకు ఉలుకు పలుకు లేని అధికారుల మెడకు చుట్టుకున్న మరో స్కాం వెలుగు చూడబోతోంది. పాస్వర్డ్ మిస్‌యూజ్.. కథ ఏమిటి..? దాని కథాకమామిషు ఏమిటి..? ఆధార పూరిత కథనం పాఠకుల ముందుకు రాబోతోంది.

# బదిలీల్లో ఘ(గ)నులు..



నిత్యం వార్తల్లో ఉండే రిజిస్ట్రేషన్ శాఖలో ఏమి జరిగినా అందులో ఏదో ఒక మర్మం దాగే ఉంటుంది. ఇక అర్బన్, లేదా అర్బన్ ప్రాంతాలకు సమీపంలో ఉండే రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో పోస్టింగ్ పొందాలంటే అంత ఆషామాషీ కాదు. ఇటీవల సెప్టెంబర్ 21న అనంతపురం రిజిస్ట్రేషన్ శాఖలో జరిగిన బదిలీల్లో లెక్కకు మించి అవకతవకలు చోటు చేసుకున్నాయన్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు గుంతకల్లు, తాడిపత్రి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆ ముఖ్య అధికారులు బదిలీల వ్యవహారంలో మొత్తం చక్రం తిప్పినట్లు తెలిసింది. రిజిస్ట్రేషన్ శాఖలో కిందిస్థాయిలో క్రియాశీలకంగా పని చేసే ఆఫీస్ సబార్డినేటర్, జూనియర్ అసిస్టెంట్ బదిలీలలో పెద్ద మొత్తంలో చేతులు మారినట్లు సమాచారం.

అనంతపురం, మేజర్ న్యూస్

ఉమ్మడి అనంతపురం జిల్లాలో బాగా డిమాండ్ ఉన్న అనంతపురం రూరల్, తాడిపత్రి, కళ్యాణదుర్గం, పెనుగొండ, చిలమత్తూరు, పుట్టపర్తి, గుంతకల్, గుత్తి, ధర్మవరం, హిందూ పురం తదితర ప్రాంతాల్లో బదిలీల్లో పోస్టింగ్స్ పొందేందుకు ఆఫీస్ సబార్డినేటర్లు, జూనియర్ అసిస్టెంట్లు పోటీ పడడంతో దాదాపు ఒక్కో బదిలీకి రూ. 2నుంచి, 3 లక్షలకు పైగా ముడుపులు తీసుకున్నట్లు తెలిసింది. అసోసియేషన్ మాటున గుంతకల్లు రిజిస్ట్రేషన్ శాఖలో పనిచేస్తున్న ఇద్దరు ప్రధాన అధికారులు, తాడిపత్రి రిజిస్ట్రేషన్ శాఖలో ఓ ప్రధాన అధికారి ఈ వ్యవహారాన్ని వెనకుండి నడిపారు. జిల్లా రిజిస్టర్ స్థాయిలో జరగాల్సిన ఈ బదిలీలను అన్నీ తామై డి.ఆర్ కాని డిఆర్ గా అసోసియేషన్ని అడ్డుపెట్టుకుని ఆ అధికారి నడిపిన వ్యవహారం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంతో పాటు విమర్శల పాలవుతోంది. తమ అనుకున్న వారికి వారు కోరుకున్న స్థానాలను కేటాయించి, ఇతరులకు మొండిచేయి చూపడంతో వీరి వ్యవహారం పట్ల రిజిస్ట్రేషన్ శాఖలో పూర్తిస్థాయిలో వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. ఇంత జరుగుతున్నా మరి జిల్లా రిజిస్ట్రార్ ఏం చేస్తున్నట్టు..? సమాధానం చెబుతారా..? వేచి చూద్దాం.

## పెద్దారెడ్డి మాటలు నమ్మి

# మోసపోవద్దు!!

### కౌన్సిలర్ మల్లికార్జున హితవు

అధికారం కోల్పోయిన తరువాత కార్యకర్తలకు భరోసా కల్పించాల్సిన కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎక్కడికెళ్లాడని ప్రశ్నించి అతన్ని నమ్ముకుని జీవితాలను నాశనం చేసుకోవద్దంటూ కౌన్సిలర్ మల్లికార్జున తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు తమ కార్యకర్తలపై నమ్ముకున్న వ్యక్తులపై అక్రమ కేసులు పెట్టడం అధికారం చలాయించేందుకు ఇష్టానుసారంగా వ్యవహరించిన వారు ప్రస్తుతం ఏమయ్యారని ప్రశ్నించారు.

- కార్యకర్తలను అడ్డుపెట్టుకోవడం కాదు.. నీ కొడుకు లేమయ్యారు అంటూ ప్రశ్న
- అధికారంలో ఉన్నప్పుడు కాదు ఇప్పుడు వచ్చి చూపియండి అంటూ సవాలు విసిరిన వైనం



### కార్యకర్తల జోలికి తాము వెళ్లమని స్పష్టం చేశాం

అనంతపురం, మేజర్ న్యూస్ : అధికారంలో ఉన్నప్పుడు కాదు, ప్రస్తుతం తాడిపత్రి ప్రాంతానికి రావాలంటేనే వారికి ధైర్యం చాలడం లేదంటూ మండిపడ్డారు. నీకంటే పోలీసులు అడ్డుకుంటున్నారు.. అధికారంలో ఉన్నప్పుడు నీ కొడుకులు చలాయించిన పెత్తనం వారు ఎందుకు రావడం లేదంటూ ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్నప్పుడు వేల కోట్ల రూపాయలను దోచుకున్న వారు

03



కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవాలకు

## అన్ని ఏర్పాట్లు సకాలంలో

# పూర్తి చేయాలి

కె.టి.ఆర్ కన్వెన్షన్ హాలులో ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర బీసీ వెల్ఫేర్ సంచాలకులు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.ఏ.మల్లికార్జున, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

03

- ఈ కేవైసీ ఉన్న వారికే ఉచిత గ్యాస్ సిలిండర్
- అవగాహన లేక లబ్ధిదారులకు కష్టాలు

## ఈ కేవైసీ కష్టాలు

# ఎన్నెన్నో..!!

ఎప్పటినుంచో పేదలకు ఊరిస్తున్న ఉచిత సిలిండర్ పథకం లబ్ధిదారులకు కొత్త చిక్కులు తెచ్చిపెడుతోంది. ఈ కేవైసీ లేని కారణంగా కొంతమంది రేషన్ కార్డు లేనందున కొంతమందికి లబ్ధిదారులు సిలిండర్ కోల్పోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో లబ్ధిదారులు ఒకింత ఆందోళన వ్యక్తం అవుతోంది ఉమ్మడి అనంత జిల్లాలో దాదాపు 15 లక్షలు పైగా వంటగ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి



ధర్మవరం మేజర్ న్యూస్: వీరందరికీ ఈ కేవైసీ ఉంటేనే ప్రస్తుతం ఉచిత గ్యాస్ సిలిండర్లు వస్తాయని పౌరసరఫరాల శాఖ అధికారులు చెబుతున్నారు. ఎల్పిజి గ్యాస్ కనెక్షన్లు ఆధార్లు లింక్ చేయాలి ఆధార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతాల్లో గ్యాస్ కనెక్షన్ అనుసంధానం చేయాలి ఈ మొత్తం ప్రక్రియలు ఈ కేవైసీ అంటారు అయితే దీనిపై సగటు వినియోగదారులకు అవగాహన లేక ఎప్పుడో గ్యాస్ కనెక్షన్ తీసుకున్న సమయంలో ఈ కేవైసీ చేయించుకొని ఆ తర్వాత

03

రేషన్ కార్డు ప్రామాణికం కావడంతో మరింత మందికి అన్యాయం

### గత ప్రభుత్వంలో 15 వేలకు పైగా దరఖాస్తులు పెండింగ్

దాన్ని పూర్తిగా వదిలేశారు .అయితే ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ కేవైసీని ఆయిల్ సంస్థలు అప్డేట్ చేసుకుంటూ ఉండాలని అధికారులు చెబుతున్నారు. ఈ విషయాలపై అవగాహన లేక ఈ కేవైసీని చాలామంది నిర్లక్ష్యం చేశారు.

**రేషన్ కార్డులు లేక అర్హులకు నష్టం..**

తాజా గణాంకాల ప్రకారం ఉమ్మడి అనంత జిల్లాలో 13,000 పైగా రేషన్ దరఖాస్తుల పెండింగ్లో ఉన్నట్లు తెలుస్తోంది. రేషన్ దరఖాస్తు చేసుకొని వారు అంతకు మించిన సంఖ్యలో ఉన్నారు. ప్రస్తుతం వీరంతా ఈ పథకానికి దూరమయ్యే ప్రమాదం కనిపిస్తోంది. మొత్తంగా ఈ కేవైసీ రేషన్ కార్డుల వ్యవహారంలో ఉమ్మడి అనంత జిల్లాలో ఐదు నుంచి ఆరు లక్షలకు మించి ఉండకపోవచ్చు అని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

**ఈ కేవైసీ ఎలా చేసుకోవాలంటే..**

స్థానికంగా ఉన్న ఎల్ పీజీ గ్యాస్ ఏజెన్సీలు వద్దకు వెళ్లి వెళ్లి ప్రతి ఒక్కరూ ఈకేవైసి చేయించుకోవచ్చు. ఈ కేవైసీ అప్డేట్ అప్డేట్ అయి ఉంటే అవసరం



## వధూవరులను ఆశీర్వదించిన పయ్యావుల శ్రీనివాసులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సోదరులు, తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఇంద్రావతి వాల్మీకి సుధాకర్ ఆహ్వానం మేరకు వివాహానికి హాజరై వధూవరులు అఖిల, నవీన్ దంపతులను ఆశీర్వదించారు. మండలంలోని పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో తెదేపా నాయకులు వాల్మీక సుధాకర్ సోదరుడు ఎర్రి స్వామి కూతురు వివాహానికి ఆదివారం తెదేపా నాయకులు పయ్యావుల శ్రీనివాసులు హాజరయ్యారు. వివాహానికి హాజరైన తమ అభిమాన నాయకునికి వాల్మీకి సుధాకర్ తో పాటు ఇంద్రావతి గ్రామానికి చెందిన తెదేపా నాయకులు, మాజీ సర్పంచులు ఎర్రగుంట్ల వెంకటేశులు, ఓబులేసు సాదర స్వాగతం పలికారు. ఆయన అక్షింతలు వేసి వధూవరులను ఆశీర్వదించారు. వివాహానికి హాజరైన పయ్యావుల శ్రీనివాసులు నియోజకవర్గ తెదేపా నాయకులు, అభిమానులను ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంత జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు రేగాటి నాగరాజు, మాజీ ఎంపీపీ ప్రతాప్ నాయుడు, పార్టీ మండల కన్వీనర్ ఎన్. విజయ భాస్కర్, పార్టీ మండల కార్యదర్శి జంగడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## కోడలిపై అత్త దాడి



**గుత్తి, మేజర్ న్యూస్ :** కొడలిపై అత్త దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన ఆదివారం సాయంత్రం బాచుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని కరిడికొండ పంచాయతీ లోని బాచుపల్లి గ్రామానికి చెందిన నందిని పై అత్త రాయి తో బలంగా దాడి చేసి గాయపరిచరన్నారు. వివరాలు. బాచుపల్లి గ్రామానికి చెందిన తాటికొండ లక్ష్మయ్య, తాటికొండ మారేమ్మ కూతురు నందినికి అదే చిక్యాల జమ్మన్న, లక్ష్మీదేవి కూమారుడు వెంకటేష్ తో గత రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కాలక్రమేణా కోడలు నందినపై అత్త మామాలకు మద్య కుటుంబ కలహాలు ఏర్పడ్డాయని తెలిపారు. అదే నెపంతో కుమారుడుకు మెదటి భార్య ఉండగానే మరో యువతితో వివాహం చేశారని, వారి మధ్య అంతర్గత విభేదాలు ఏర్పడి చివరికి గుత్తి పోలీస్ స్టేషన్ లో ఇరువర్గాల పంచాయతీ లు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎలాగైనా మొదటి కోడలు నందినిని వదలించుకోవాలని ఇంటికి వచ్చిన కోడలి పై దాడి చేసి గాయపరిచినట్లు తల్లి తండ్రులు ఆరోపించారు. గాయపడిన నందినిని మెరుగైన చికిత్స నిమిత్తం అనంతరం అసుపత్రికి కి తరలించారు. ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. మా కూతురు నందినికి న్యాయం జరగాలని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

## గ్రంథాలయాల ప్రాముఖ్యతపై
# విద్యార్థులకు అవగాహన
### గ్రంథాలయాలు ఆధునిక సమాచార కేంద్రాలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రంథాలయాలు ఆధునిక సమాచార కేంద్రాలని, విద్యార్థులు నిత్యం గ్రంధాలయాలకు రావడం అలవాటు చేసుకొని, అందులో ఉన్న పుస్తకాలను చదివి తమ విజ్ఞానాన్ని మెరుగుపరుచుకోవాలని గ్రంథాలయ అధికారి వై. ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు తలారి గోపాల్ తెలిపారు. శనివారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ అధికారి వై. ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఉరవకొండ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాల ఆవశ్యకత, నేటి సమాజంలో వాటి పాత్ర గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ ఉపాధ్యాయులు తలారి గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాన్ని అందించే భాండాగారాలు అని తెలిపారు. ప్రతిరోజు ఒక గంట సమయాన్ని గ్రంథాలయంలో గడిపే విధంగా విద్యార్థులు తమ ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. గ్రంథాలయాలు ఆధునిక సమాచార కేంద్రాలని, బయట ఎక్కడా అందుబాటులో లేని ప్రతి సమాచారం గ్రంథాలయంలో తెలుసుకునే



వెసులుబాటు ఉంటుందన్నారు. ఇక్కడ చదువుకున్న ప్రతి అంశం గ్రూప్ 2, ఐఏఎస్, ఐపీఎస్ ఇతరత్రా పోటీ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని అవగాహన కల్పించారు. విద్యార్థులు ఇక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలను చదివి తమ జ్ఞానాన్ని పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఉపాధ్యాయులు తలారి గోపాల్ చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి కాలువపల్లి గ్రామంలో శ్రీ పెద్దమ్మ దేవత సంప్రోక్షణచర ప్రతిష్ట



### బెల్డోణ రామనాథ శాస్త్రుల వారి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు పూజలు, హెూమాలు నిర్వహణ

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబడిన శ్రీ పెద్దమ్మ దేవాలయం, దేవత సంప్రోక్షణచర ప్రతిష్ట కార్యక్రమం పూజలు హెూమాలు సోమవారం నుండి మూడు రోజులపాటు బెల్డోన్ రామనాథ శాస్త్రులువారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడును. స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం కార్తీక బహుళ తదియ సోమవారం మొదలు కార్తీక బహుళ పంచమి బుధవారం వరకు దీక్షతో కాలువపల్లి గ్రామంలో వెలిసిన శ్రీ పెద్దమ్మ దేవి సంప్రోక్షణాచర ప్రతిష్ట, చండీ హెూమము జరుగును. ఈ కార్యక్రమానికి భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని మనవి కార్యక్రమం వివరాలు సోమవారం ఉదయం గంగపూజ, గోవు పూజ, గణపతి పూజ, పుణ్యహవాచనం, ఋత్విగరణం, పంచకవ్య ప్రాశనము, మేళనం, రక్ష బంధనం, యాగశాల ప్రవేశం ,ప్రధాన కలశ స్థాపనం, నవగ్రహారాధన, మూలాల మంత్ర జపములు, సప్తశతీపారాయణం, మహా మంగళహారతి తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించబడును. సాయంత్రం వాస్తు కలస్థాపన అంకుదార్పణ, దీక్షా హెూమము, దుర్గా హెూమము, మూల మంత్ర జపములు, మహా మంగళారతి తీర్థప్రసాద వినియోగం 19వ తేదీ మంగళవారం ఉదయం ప్రాంత:కాల పూజ దీక్షా హెూమము, ఆదివాప హెూమములు, మూల మంత్ర జపములు, దుర్గా సప్త శతీ పారాయణ, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం సాయంత్రం మహాస్నపనం, శయ్యాది వాసం, పుష్పాదివాసం, మూలమంత్ర జపములు, మహాన్నపనము, తీర్థ ప్రసాద వినియోగం ఉండునని తెలిపారు. 20వ తేదీన బుధవారం తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తమున 4:15 నిమిషాల నుండి 5 :15 నిమిషాల కన్యాలగ్నం నందు చర ప్రతిష్ట, విగ్రహ అలంకారము, ప్రతిష్ట హెూమములు, ఉదయం చండీ హెూమము, బలి, పూర్ణాహుతి మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగాలు నిర్వహించబడనని పెద్దమ్మ దేవత భక్తమండలి కాలువపల్లి గ్రామస్తుల తెలిపారు కావున గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృప పొందగలరని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## గౌరమ్మ దేవి ఊరేగింపు
# వందలాదిగా తరలివచ్చిన మహిళలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ పట్టణంలో ఆదివారం తెల్లవారుజాము నుండి పిల్లలు పెద్దలు అందరూ కోలహాలంతో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పురువీదుల గుండా ఊరేగింపుగా నిర్వహిస్తూ కనేకల్ లోని శ్రీ సిద్ధప్ప దేవాలయం దగ్గర మరియు కురుబ వారి వీధిలోని బీరప్ప దేవాలయం దగ్గర అమ్మవారిని ప్రతిష్టించిన మండపాలులో గౌరమ్మ దేవి ఉత్సవాలు మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం సాయంకాలం నుండి గౌరమ్మ దేవి ప్రాంగణంలో చిన్న పిల్లల చేత డాన్స్ ప్రోగ్రాం మరియు కోలాటం పాటలు ఆలపించారు. రాత్రిపూట ట్రాక్టర్ మీద అమ్మవారిని అలంకరించి కూర్చున్న బెట్టి పురవీధుల గుండా ఊరేగిస్తూ చిన్నపిల్లలతో కోలాటం అలాగే ఆడుతూ పాడుతూ మేళతాళాలతో బాణాసంచా పేలుస్తూ గౌరమ్మ తల్లిని ఊరేగిస్తూ కనేకల్ శ్రీ చిక్కనేశ్వర ఒడియారు చెరువు నందున భక్తిశ్రద్ధలతో పాటలు పాడి టెంకయలు కొట్టి హారతిలిచి పోయిరావమ్మా గౌరమ్మ తల్లి చక్కెర హారతులు అఖండ దీపాలతో అమ్మవారిని కొలిచారు. ఆదివారం తెల్లవారుజామున చెరువు వరకు ఏటికి తరలించే ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని గంగమ్మ నీటిఒడిలోకి వెళ్లి వదిలి అమ్మవారిని గౌరమ్మ తల్లి పోయిరావమ్మా అంటూ అందరూ సాగనంపారు. ఈ కార్యక్రమంలో పిల్లల పెద్దలు సంప్రదాయ దుస్తులను ధరించి ఘనంగా పూజలు నిర్వహించారు.

## హెూల్ సేల్ వ్యాపారులతో
# వన్ టౌన్ సీఐ మనోహర్ సమావేశం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని హెూల్ సేల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు సభ్యులతో పట్టణ వన్ టౌన్ సిఐ మనోహర్ ఆదివారం సాయంత్రం ట్రాఫిక్ సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మనోహర్ మాట్లాడుతూ పట్టణంలోని ట్రాఫిక్ అధికమించడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ట్రాఫిక్ అసౌకర్యాన్ని తగ్గించడానికి గూడ్స్ వాహనాల్లో లోడ్ మరియు అన్లోడ్ చేసే సమయంలో రాత్రి పూట మాత్రమే ఈ పనులు నిర్వహించాలని కమిటీ సభ్యులకు తెలియజేశారు. అదేవిధంగా పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా దొంగల బారిన నుండి వ్యాపారస్తులు అప్రమత్తంగా ఉండి రహదారిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వ్యాపారస్తులను కోరారు. ఈ సమావేశంలో హెూల్ సేల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జెసి కుటుంబ ఆధ్వర్యంలో
# కార్తీకమాస వనభోజన మహెూత్సవం




**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మహెూత్సవాలు జెసి కుటుంబ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మూడవ కార్తీక సోమవారం సందర్భంగా శివయ్య దర్శనానికి వచ్చే భక్తులకు జెసి కుటుంబ ఆధ్వర్యంలో సోమవారం కార్తీకమాస వనభోజనం మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఆదివారం ఒక ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా ఈ కార్తీకమాస వనభోజనం మహెూత్సవానికి ప్రజలందరూ హాజరు కావాలని జెసి పిలుపునిచ్చారు.

## జనసేన నగర అధ్యక్షుడి స్వగృహానికి కుటుంబ సమేతంగా విచ్చేసిన అహుడా చైర్మన్ టిసి వరుణ్

### హారతులు పట్టి స్వాగతం పలికిన కుటుంబ సభ్యులు

### పలువురు జనసేన పార్టీలో చేరిక



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం హిందూపురం అర్బన్ అథారిటీ చైర్మన్ గా నియమితులైన జనసేన జిల్లా అధ్యక్షులు టీసీ వరుణ్ జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు ఆహ్వానం మేరకు ఆయన స్వగృహానికి ఆదివారం సాయంత్రం కుటుంబ సమేతంగా విచ్చేశారు. వరుణ్ కుటుంబ సభ్యులకు హారతులు పట్టి, బాణాసంచా పేల్చి స్వాగతం పలికారు. అహుడా చైర్మన్ గా నియమితులైన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ టీసి వరుణ్ కు పొదిలి బాబురావు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. దశాబ్ద కాలం కల నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం 46వ డివిజన్ కు చెందిన టీవీల నారాయణస్వామి కుమారుడు ముఖేష్ ఆధ్వర్యంలో 15 మంది జనసేన పార్టీలో చేరారు. వారిని జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టిసి వరుణ్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

### కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవాలకు

# అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలి



**అనంతపురము మేజర్ న్యూస్:** ఈనెల 18న సోమవారం నిర్వహించే శ్రీ కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవం కార్యక్రమం నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర బీసీ వెల్ఫేర్ సంచాలకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.ఏ.మల్లికార్జున , జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం ఈనెల 18వ తేదీన నిర్వహించే కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవం సందర్భంగా అనంతపురం నగరంలోని గుత్తి రోడ్ లో ఉన్న కె.టి.ఆర్ కన్వెన్షన్ హాల్లో కార్యక్రమం సంబంధిత ఏర్పాట్లను రాష్ట్ర బీసీ వెల్ఫేర్ సంచాలకులు మరియు మేనేజింగ్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భక్త కనకదాస రాష్ట్రస్థాయి జయంతోత్సవం కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనడం జరుగుతుందని, రాష్ట్రస్థాయి జయంతోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. కె.టి.ఆర్ కన్వెన్షన్ హాల్లో డయాస్ పైన వీఐపీల సీటింగ్ ఏర్పాట్లు, ప్రసంగాల ఏర్పాటు జాగ్రత్తగా చేపట్టాలన్నారు. వీఐపీలు వచ్చి వెళ్లేచోట అవసరమైన భద్రత ఉండాలన్నారు. హాల్లో అవసరమైన ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలన్నారు. డిఆర్డీఏ, మెప్మా పీడీలు మండలాల్లో అవగాహన నిర్వహించి కార్యక్రమానికి ప్రజలను తరలించేలా చూడాలన్నారు. కార్యక్రమానికి వచ్చే వారికి తాగునీరు అందించాలని, భోజన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమానికి వచ్చే వారికి పార్కింగ్ ఏర్పాట్లు సజావుగా చేయాలని తహసిల్దార్ కు సూచించారు. సంబంధిత అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా తక్షణం ఏర్పాట్ల పూర్తికి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపిస్వి బిసిబి కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ తనూజ రాణి, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఆర్డీఓ కేశవనాయుడు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఐ.అండ్.పీఆర్. డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, డిటీడబ్ల్యూఓ రామాంజనేయులు, తహసీల్దార్ హరికుమార్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన అమిలినేని సురేంద్ర బాబు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యేగా చంద్రగిరి నియోజకవర్గానికి నారా రామ్మూర్తి నాయుడు చేసిన సేవలు ఎనలేనివని కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం నారా రామ్మూర్తి నాయుడు అందించిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమన్నారు. మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కుటుంబసభ్యులకి ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని వేడుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# రాయలసీమకు అన్యాయం చేస్తే మరో ఉద్యమం తప్పదు

### కర్నూలు నుంచి హైకోర్టు లోకాయుక్త, హెచ్ఆర్సీ తరలిస్తున్నా నోరుపెదని బీజెపీ : అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరిక

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అభివృద్ధిలో వెనుకబడిన





రాయలసీమకు అన్యాయం చేస్తే మరో ప్రాంతీయ ఉద్యమం తప్పదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఆదివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా రాయలసీమకు అన్యాయమే జరుగుతోందని తెలిపారు. కర్నూలుకు కేటాయించిన హైకోర్టు, మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర కార్యాలయం, లోకాయుక్తా, న్యాయ కళాశాలలను అమరావతికి తరలించడం అన్యాయమన్నారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల విషయంలోనూ చంద్రబాబు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. గతంలో హంద్రీనీవాను శంకుస్థాపనలకే పరిమితం చేశారని, హంద్రీనీవా సామర్థ్యం 3850 క్యూసెక్కులు ఉంటే 2200 క్యూసెక్కులే వస్తున్నాయని, దీన్ని 6200 క్యూసెక్కుల సామర్థ్యానికి వైఎస్ జగన్మోహన్రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే జీవో జారీ చేశారని గుర్తు చేశారు. కానీ నేడు కూటమి ప్రభుత్వంలో మళ్లీ 3850 క్యూసెక్కులకే పరిమితం చేస్తున్నారని తెలిపారు. రాయలసీమ అభివృద్ధి బీజేపీ డిక్లరేషన్లో హైకోర్టు కర్నూలులోఉండాలని ఆనాడు చెప్పిన బీజేపీ నాయకులు ఈ రోజు ఏమయ్యారని ప్రశ్నించారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఐదు నెలలైందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మాత్రం అమలుకు నోచుకోలేదని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి గురించి చర్చించకుండా కేవలం జగన్ను విమర్శించడానికే అసెంబ్లీ సమావేశాలను పెట్టుకున్నట్లు కనిపిస్తోందన్నారు. ఏపీ అంటే అమరావతి, పోలవరమేనా అని అనంత వెంకటరామిరెడ్డి ప్రశ్నించారు. శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం కర్నూలులో హైకోర్టు అనేది సీమ ప్రజల హక్కు అని తెలిపారు. ఈ సమావేశంలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సాకే చంద్రశేఖర్, వైసీపీ నగర అధ్యక్షుడు చింతా సోమశేఖరరెడ్డి పాల్గొన్నారు.

### విద్యా వ్యతిరేక విధానాలపై

# నిరంతర పోరాటం

### ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వేమన





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన విద్యా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేసి వాటి అమలు తక్షణమే విరమించుకునేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తామని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వేమన తెలిపారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ సమీక్ష సమావేశం నిర్వహించగా రాష్ట్ర అధ్యక్షులు వేమన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో విప్లవ విద్యార్థి సంఘం అయినటువంటి ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉద్యమాలను కొనసాగించేందుకు సమాయత్తమవుతున్నట్లు వెల్లడించారు. విద్యా వ్యతిరేక విధానాలపై ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీ గడ్డపై పోరాటాలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధమవుతున్నట్లు గుర్తు చేశారు. విద్యా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు స్థానిక నాయకత్వాన్ని బలపరచాలన్న ఆలోచనతో ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ కన్వీనర్ గా భీమేష్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు. కన్వీనర్ బాధ్యతలు చేపట్టిన భీమేష్ విద్యారంగ సమస్యలు, విద్యార్థుల పెండింగ్ బకాయిలపై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తమ వంతు పోరాటాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు చరణ్, రాజేష్, శ్రీరామ్, నరసింహ, వంశీ, సాగర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ గౌరీదేవి నిమజ్జనం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ రామేశ్వర స్వామి ఆలయ ఆవరణంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శుక్రవారం శ్రీ గౌరీ దేవి ప్రతిమను ఏర్పాటు చేసి మూడు రోజుల పాటు గౌరీదేవికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, చివరి రోజు ఆదివారం గౌరీదేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం సాయంత్రం పూలతో అలంకరించిన ట్రాక్టర్లులో శ్రీ గౌరీ దేవి విగ్రహాని ట్రాక్టర్లో ఉంచి పురవీధుల గుండా మేల తాళాలతో శివుని పాటలతో కోలాటం ఆడుతూ యువతులు హారతులను చేపట్టి పురువీధుల గుండా వెళ్లి మాంగోటి చెరువులో శ్రీ గౌరీదేవి ప్రతిమ నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## ఈ కేవైసీ కష్టాలు ఎన్నెన్నో..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

లేదు లేని పక్షంలో బయోమెట్రిక్ పద్ధతి గాని ఆధార్ ఓటీపీ ద్వారా గాని ఈ కేవైసీ చేయించుకోవచ్చు. గ్యాస్ డెలివరీ సమయంలో డెలివరీ బాయ్ కూడా ఈ కేవైసీ చేయవచ్చు గ్యాస్ డెలివరీ బాయ్ ఇంటికి వచ్చిన సమయంలో అతనికి తమ గ్యాస్ కనెక్షన్ వివరాలు చెబితే గ్యాస్ బాయ్ తన వద్దనున్న సంబంధిత (ఇండేన్ గ్యాస్ హెచ్ పీ, భరత్ గ్యాస్) ఏజెన్సీల మొబైల్ యాప్ ఆధార్ ఓటిపి పద్ధతిలో ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయవచ్చు. ఎవరికి వారుగా కూడా ఈ కేవైసీ చేసుకోవచ్చు. ఆయా సంస్థకు సంబంధించి యాప్ ను మొబైల్ డౌన్లోడ్ చేసుకోవాలి.

## పెద్దారెడ్డి మాటలు నమ్మి మోసపోవద్దు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం విదేశాలలో చల్లటి ప్రదేశాలలో సేద తీరుతున్నారని అనుభవించేందుకు సంతానం కావాలి.. ఇబ్బందులు పడేందుకు మాత్రమే కార్యకర్తలు గుర్తుకొచ్చారా? అంటూ ప్రశ్నించారు. తాము ఏనాడు కూడా కార్యకర్తల జోలికి రాలేదన్నారు. అయితే నియోజకవర్గంలోని అన్ని మండలాలలో గత ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇష్టం వచ్చినట్లు వ్యవహరించిన వారిని తమపై అతిగా పెత్తనం చెలాయించిన వారిని మాత్రం వదిలిపెట్టమని హెచ్చరించారు. వేలకోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించుకొని ఇప్పుడు మాత్రం కార్యకర్తలకు అండగా ఉంటానని ప్రగల్భాలు పలుకుతున్నాడని ధ్వజమెత్తారు. కార్యకర్తలకు అండగా నిలవాల్సిన నీవు, లేకపోతే నీ కుమారులు ఏమయ్యారని ప్రశ్నించారు. కేవలం అధికారాన్ని చలాయించేందుకు మాత్రమే వారు అర్హులా అని ప్రశ్నించారు. కార్యకర్తల జోలికి తాము ఏనాడు వెళ్లలేదని స్పష్టం చేశారు. తమను రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా ఇబ్బందులకు గురిచేసిన వారిని మాత్రం ఎలాంటి పరిస్థితుల్లోనూ వదిలే ప్రసక్తి లేదని హెచ్చరించారు. తాము తాడిపత్రి అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. అనంతపురంలోని తన నివాసంలో కార్యకర్తలకు అండగా ఉంటానని కేవలం ప్రగల్భాలు పలుకుతున్నాడని వాటిని కార్యకర్తలు నమ్మి మరోసారి మోసపోవద్దని హెచ్చరించారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కవి సమ్మేళనం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం నాలుగవ రోజు సంస్థ కార్యదర్శి రమ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం కార్యక్రమం ప్రముఖ కవి కొత్తపల్లి సురేష్ నిర్వహణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోసల నారాయణస్వామి, కోటి గారి వన్నప్ప, మధురశ్రీ, లీలా మనోహర్, వడ్డీ సుధాకర్, అంకే శ్రీనివాసులు, విశ్వనాథ రెడ్డి, లక్ష్మీ శ్యామ్, ఏపి నాగేంద్ర, జూటూరు షరీఫ్, జి.అశోక్ కుమార్, సి.ఆకుల రఘురాం, షేక్ కంబదూరు నబిరసూల్ పాల్గొని తమ కవిత్వంతో ప్రేక్షకులను అలరించారు. తదుపరి స్కూలు విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలతో ప్రేక్షకులను అలరించారు.

### గ్రంథాలయ వారోత్సవాల్లో

# భాగంగా కవి సమ్మేళనం



**గుంతకల్లు అర్బన్, మేజర్న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు శాఖా గ్రంథాలయము నందు కూడా గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించడమైనది. ఆదివారం కవి సమ్మేళనం పురస్కరించుకొని గ్రంథాలయ భవనం నందు గ్రంథాలయాధికారి వారి అధ్యక్షతన ఏర్పాటు చేయబడ్డ సభా సమావేశం నకు కవి రచయిత అగ్లోపన్యాసకులు డాక్టర్ కొండారెడ్డి ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమం లో గ్రంథాలయల ఉద్యమానికి ఎంతగానో ఉపకరించాయని తెలిపారు. చరిత్ర లో తొంగి చూస్తే అత్యంత మేధావులు గా కీర్తించ బడుతున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, స్వామి వివేకానంద, భగతసింగ్, ఎపిజె అబ్దుల్ కలాం నిరంతరం పుస్తక పఠనం ద్వారానే గొప్ప వారయ్యారు, కావున సమాజంలో ప్రతి ఒక్కరు పుస్తక పఠనం అలవర్చు కొవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహా గ్రంథాలయాధికారిని హేమలత, రికార్డు అసిస్టెంట్ రాము, పాఠకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆసుపత్రికి దిక్కెవరు?

## అస్తవ్యస్తంగా పాలన

- కీలక విభాగాలలో సిబ్బంది మధ్య కొట్లాటలు
- పేదల ప్రాణాలతో చెలగాటమంటూ తీవ్ర విమర్శలు
- చోద్యం చూస్తున్న ఉన్నతాధికారి
- రచ్చకెక్కిన వ్యవహారం
- అధికారులెవరో పెత్తనం ఎవరిదో అర్థం కాని వైనం

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వ్యవహారం పూర్తిగా రచ్చకెక్కి రోడ్డున పడే దౌర్భాగ్యమైన పరిస్థితి కొనసాగుతోంది. జిల్లా ఉన్నతాధికారులు ఆసుపత్రిలో జరుగుతున్న అంతర్గత కుమ్ములాటల వ్యవహారంలో చూసి చూడనట్లు వ్యవహరిస్తుండగా ఆసుపత్రిలో దుర్భరమైన పరిస్థితి నెలకొందని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. కీలక విభాగాలలో సిబ్బంది ఒకరంటే ఒకరు తమ ఆధిపత్యం చెలాయించాలని ఉద్దేశంతో పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టించుకునే అధికారులు పూర్తిగా చోద్యం చూస్తున్న నేపథ్యంలో ఈ వ్యవహారం రోడ్డుకెక్కిందని తీవ్రంగా విమర్శిస్తున్నారు.

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

### ఈఓటిలో కోల్డ్ వార్

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఈవోటి విభాగంలో సిబ్బంది మధ్య గత 15 రోజుల నుంచి కోల్డ్ వారు కొనసాగుతోంది. నర్సింగ్ సిబ్బంది, టెక్నీషియన్ల మధ్య వాగ్వివాద పూర్తిగా రచ్చకెక్కింది. ఈ వ్యవహారం కాస్త రాష్ట్ర స్థాయి వరకు పాకి ఇతర జిల్లాలలోని వారు కూడా వీరి వ్యవహారంపై తీవ్రమైన విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అసలు పాలన ఉందా లేక అధికారులు తమ అధికార దుర్వినియోగానికి పాల్పడడం ద్వారా వారిలో వారికి నచ్చక ఇష్టానుసారంగా వ్యవహరిస్తు న్నారా అంటూ తీవ్రంగా విమర్శిస్తున్నారు. అంతేకాకుండా శస్త్ర చికిత్స కోసం వచ్చిన వారి ఎదుట వారు వాగ్వివాదానికి దిగుతుండడంతో ఈ వ్యవహారం పూర్తిగా విమర్శలకు తావిస్తోంది. ఉన్నతాధికారులు కేవలం చోద్యం చూస్తున్న నేపథ్యంలోనే ఇలాంటి వ్యవహారం కొనసాగుతోందని విమర్శిస్తున్నారు.

### సేవలలో నిర్లక్ష్యం

గత కొద్ది రోజుల క్రితం ఫిమేల్ మెడిసిన్ వార్డులో సరైన వైద్యం అందక ఓ రోగి మృతి చెందాడు. రోగికి సంబంధించి ఆక్సిజన్ అందడం లేదని తీవ్ర అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నాడని రోగి బంధువులు చెప్పిన అక్కడి సిబ్బంది కనీసం వైద్యం అందించేందుకు ప్రయత్నించలేదు. వారు చెబుతున్న వినిపించుకోకుండా సెల్ ఫోన్ తో తన కాలక్షేపం చేస్తుందని వారు తీవ్రంగా విమర్శించారు. దీంతో అడ్మిషన్ లో ఉన్న రోగి మృతి చెందడంతో వారి బంధువులు ఆందోళనకు దిగారు. దీంతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న ఉన్నతాధికారులు వారిని కట్టడి చేయాలనుకున్న సేవలలో నిర్లక్ష్యం కారణం గానే తాము ఇలా వ్యవహరిస్తున్నామంటూ వారిపై కూడా విమర్శించారు. కనీసం తమ బాధ్యతలను మరిచి వ్యవహరిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు.

### ఎక్సరే విభాగంలో కాంట్రాక్టు ఉద్యోగి హల్ చల్

ఎక్సరే విభాగంలో ఇటీవల కాలంలో చోటు చేసుకున్న అనేక వ్యవహారాలు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. చీఫ్ రేడియోగ్రాఫర్లు అందుబాటులో ఉండగా వారిని కాదని కింది స్థాయి ఉద్యోగి డేటా ఎంట్రీ ఆపరేటర్ కు ఇన్చార్జి బాధ్యతలను అప్పగించారు. కనీసం రూల్ పొజిషన్ ఏంటి అని కూడా తెలియకుండా ఉన్నతాధికారులు వ్యవహరిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. అదేవిధంగా ఆ డేటా ఎంట్రీ ఆపరేటర్ పై వ్యక్తిగతంగా డీజే నిర్వహిస్తున్నాడని అందులో పని చేసేందుకు ఇక్కడ ఎక్స్రే విభాగంలో పనిచేసే విద్యార్థులను వినియోగించుకుంటున్నాడని అనేక ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో అతనిపై చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. అందులో వారికి వాటా ఉందని విమర్శలు వినిపిస్తున్నాయి. వాటిని నిజం చేస్తూ ఇటీవల ఆ శాఖకు సంబంధించిన ఉన్నతాధికారి సెలవు పై వెళుతూ డేటా ఎంట్రీ ఆపరేటర్కు బాధ్యతలు అప్పగించడం పై తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయి. అతను అదే అదునుగా చూసుకొని ఎక్సరే విభాగంలో పని చేస్తున్న వారిని తన పెత్తనం చెలాయించే విధంగా వ్యవహరిస్తుండడంతో వారి మధ్య సఖ్యత లోపించింది. తమపై అధికారం చలాయించేందుకు నీకు అధికారం ఎవరిచ్చారు అంటూ వారు కూడా రోగుల ముందే కొట్లాటలకు దిగుతున్నారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇంత దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కొనసాగుతున్న కనీసం ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై మీనమేషాలు లెక్కిస్తున్నారు. సిబ్బంది వ్యవహారం సర్వత్ర విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వాటిని కట్టడి చేయాల్సిన అధికారులు తమ కార్యాలయం దాటి బయటికి రాకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు.

### పర్యవేక్షణ గాలికొదిలేశారు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆయా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు వైద్య సేవలు అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నడమే కాకుండా పర్యవేక్షణను పూర్తిగా గాలికి వదిలేసారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రిలోని వ్యవహారం రోజురోజుకు దిగజారి పోతున్న అధికార యంత్రాంగంలో మాత్రం కనీస చలనం లేకపోవడం దౌర్భాగ్యం అని విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని వ్యవహారం పూర్తిగా చేయి దాటిపోయిందని అధికారులలో వారంటే లెక్కలేని తనంతో వ్యవహరిస్తుండడంతో వైద్య సేవలు పూర్తిగా క్షీణించి పోయాయని విమర్శిస్తున్నారు. ఆయా విభాగాలలోని ఉన్నతాధికారులు ఓపి సమయాలలో కూడా అందుబాటులో లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారంటూ విమర్శిస్తున్నారు. ఇటీవల జనరల్ మెడిసిన్ విభాగంలో ఉదయం 12 గంటలకే ఓపిని బంద్ చేసి వెళ్లిపోయిన సంఘటన ఆర్ఎంఓ శివ కుమార్ దృష్టికి తీసుకురాగా ఆయన వచ్చి ఓపి తలుపులు తెరిచిన సంఘటన కూడా జరిగింది. ఇంతటి దౌర్భాగ్యమైన పరిస్థితి ఉన్నప్పటికీ ఉన్నతాధికారిలో కనీసం చలనం లేకపోవడం దౌర్భాగ్యం అంటూ విమర్శిస్తున్నారు.



## దుద్దేకుంట గ్రామంలో వజ్రాల సుంకలమ్మ విగ్రహ ప్రతిష్ఠ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన వజ్రాల సుంకులమ్మ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సుంకలమ్మ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లు వుంచి పురవీధుల గుండా మహిళల హారతులు చేపట్టే మేళ తాళాలతో పురవీధుల గుండా ఊరేగింపుగా నూతనంగా నిర్మించిన సుంకులమ్మదేవాలయం చేరుకొని అనంతరం విగ్రహాన్నికి వేద పండితులు పురోహితులు, ప్రాణ ప్రతిష్ట, అభిషేకాలు, పూజలు నిర్వహించి అనంతరం విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు, వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు.

## 23న రాష్ట్ర గవర్నర్ రాక

### నేటి నుంచి సత్యసాయి బాబా జయంతి వేడుకలు ప్రారంభం

పుట్టపర్తి మేజర్ న్యూస్:
ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిలో నేటి నుంచి శ్రీ సత్యసాయిబాబా జయంతి వేడుకలు ప్రారంభం కానున్నాయి. సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకలు సోమవారం వేణుగోపాలస్వామి రథోత్సవంతో ప్రారంభమవుతాయి. సోమవారం ఉదయం ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో సత్యసాయి భక్తులు శ్రీ సాయి సత్యనారాయణ వ్రతంతో వేడుకలకు అంకురార్పణ జరపనున్నారు. శ్రీ సాయి సత్యనారాయణ వ్రతంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడానికి ట్రస్ట్ వర్గాలు అన్ని ఏర్పాట్లు చేశాయి. సాయి కుల్వంత్ సభ మందిరంలో శ్రీ సాయిసత్యనారాయణ వ్రతంతో పాటు శ్రీ సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేణుగోపాల స్వామి రథం వద్దకు ఉత్సవమూర్తులను తీసుకువస్తారు. ఉదయం 9 గంటలకు పట్టణంలోని గోపురం గేటు వద్ద రథం పై వేణుగోపాలస్వామి ఉత్సవ మూర్తిని ఏర్పాటు చేసి రథోత్సవంతో సత్యసాయి జయంతి వేడుకలను ప్రారంభిస్తారు. 19వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతుంది. 22వ తేదీ శ్రీ సత్య సాయి డీమ్డ్ యూనివర్సిటీ లోని విద్యార్థులకు బంగారు పథకాలతోపాటు డాక్టరేట్ లు ప్రధానం చేస్తారు. 23వ తేదీ ప్రశాంతి నిలయంలో శ్రీ సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ విచ్చేయనున్నారు. 23వ తేదీ జరిగే జయంతి వేడుకలలో గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొని ప్రసంగించనున్నారు. గవర్నర్ రాకను పురస్కరించుకొని జిల్లా అధికారులు భద్రత ఏర్పాట్లను పరివేక్షించారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ తో



పాటు పోలీసు అధికారులు సత్యసాయి విమానాశ్రయం తో పాటు ప్రశాంతి నిలయంలో బందోబస్తును సమీక్షించారు. సోమవారం ఉదయం జరిగే వేణుగోపాలస్వామి రథోత్సవం కు ట్రస్ట్ వర్గాలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాయి.

### నేటి నుంచి ప్రశాంతి నిలయంలో అన్నదానం...

శ్రీ సత్య సాయి బాబా 99 వ జయంతి వేడుకల సందర్భంగా నేటి నుంచి అన్నదాన కార్యక్రమం జరగనుంది. 18వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ప్రశాంతి నిలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు అన్నదానం నిర్వహించడానికి ట్రస్ట్ వర్గాలు తగిన ఏర్పాట్లు చేశాయి. ఆదివారం శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఆర్గనైజింగ్ ట్రస్టి రత్నాకర్ అన్నదానం కేంద్రం నందు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## సామాజిక సేవకుడు దీపక్ దయానంద్‌కు డాక్టరేట్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రముఖ న్యాయవేత్త, సామాజిక కార్యకర్త దీపక్ దయానందన్ తన అద్భుతమైన సేవలకు గుర్తింపుగా అమెరికన్ యూనివర్శిటీ నుండి గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. పేదల సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తున్న దీపక్ దయానందన్, 2008 నుండి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న దీపక్, తన చట్టపరమైన జ్ఞానాన్ని మరియు సామాజిక కోరికను కలిపి అనేక మంది జీవితాలను మార్చారు. విద్యా ప్రోత్సాహం, అణగారిన వర్గాలకు న్యాయ సహాయం వంటి వివిధ సామాజిక చొరవలకు నాయకత్వం వహిస్తున్నారు. బాస్ ఫౌండేషన్ ద్వారా పేదరిక నిర్మూలన, యువత సాధికారత, ఆరోగ్య సంరక్షణ వంటి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. మానవ సేవ మాధవ సేవ అనే నమ్మకంతో తన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీపక్‌కు ఈ అవార్డు లభించడం ఆయన కృషికి ఒక గుర్తింపు మాత్రమే కాదు, ఇతరులకు స్ఫూర్తి కూడా. ఆయన కథ మనందరికీ సమాజ సేవ యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది.

## హిందూపురం శాఖ గ్రంథాలయంలో కవి సమ్మేళనం



హిందూపురం మేజర్ న్యూస్: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఈ వారం హిందూపురం శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి శ్రీధర్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం భాగంగా గ్రంథాలయాలపై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ కవి సడ్లపల్లి చిదంబరరెడ్డి , కల్లూరు రాఘవేంద్ర ,సొంటి జయప్రకాష్ ,ఎం .సి గంగాధర్ విశ్రాంతి స్కై యూనివర్సిటీ లైబ్రేరియన్ ఎల్. వి గుండురావు , ఉపాధ్యాయులు రెడ్డప్ప హాజరై గ్రంథాలయాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు, కల్లూరు రాఘవేంద్ర మాట్లాడుతూ గ్రంథాలయాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, మన ముందు తరాలవారు తమ జ్ఞానం తమతోనే ఆగిపోకుండా ఉండటానికి గ్రంథాలు రచించారని, గ్రంథాలు చరిత్ర యొక్క భాగాలని, వాటి ద్వారా పూర్వంలో జరిగిన సంఘటలను తెలుసుకోవచ్చని, ఈనాటికి ఆనాటికి జరిగిన మార్పులను గ్రంథాలను చదవడం ద్వారా తెలుసుకోవచ్చని తెలియజేసారు. సడ్లపల్లి చిదంబర రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల వాటి ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు విపులంగా వివరించారు ,ఎంసీ గంగాధర్ మాట్లాడుతూ నేటి చరిత్ర భావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకము అజ్ఞానం తొలగించి విజ్ఞానమనే జ్యోతిని మనలో నడిపే సాధనమే పుస్తకమని నా 100 కేజీ ఆఫ్ గ్యాస్ పెట్రోల్ ఫోన్ చేస్తా ని తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది ఫయాజ్ గ్రంథ పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలపై అవగాహన సదస్సు



తాడిమర్రి మేజర్ న్యూస్ : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం నాడు తాడిమర్రి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి డి . శీనా నాయక్ ఆధ్వర్యంలో గ్రంథాలయాలపై అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఉపాధ్యాయులు శ్రీమతి ఎమ్. రోజామణి హిందీపండిట్ , మరియు శ్రీమతి ప్రతిభ భారతి తెలుగు పండిట్ విచ్చేసి గ్రంథాలయాల పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కలిపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రంథాలయాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, మన ముందు తరాలవారు తమ జ్ఞానం తమతోనే ఆగిపోకుండా ఉండటానికి గ్రంథాలు రచించారు అని తెలియజేసారు. అనంతరం పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయాలు వాటి ఆవశ్యకత అను అంశం మీద వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. అనతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు . ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి డి. శీనా నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విజయవంతంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం



అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ సూచనలు మేరకు అంబేద్కర్ నగర్ 21 డివిజన్ లో సభ్యత్వం నమోదు కార్యక్రమం లో పాల్గొన్న తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల ప్రమాద భీమా అందుతుందని డివిజన్ ప్రజలకు చెప్పడం జరిగినది అందువలన ప్రజలు ప్రతి ఒక్కరూ సంతోషంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని గతంలో కూడా శ్రీ నారా చంద్రబాబునాయుడు రెండు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాడని తమ ప్రభుత్వం మంచి ప్రభుత్వమని తెలియజేశారు.

# రాయలసీమలో తొలిసారిగా “లంగ్ టాక్స్”

– ఊపిరితిత్తుల సమస్యలపై వైద్యనిపుణుల విస్తృత చర్చ
– కిమ్స్ సవీరా ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఒక రోజు సదస్సును ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రాయలసీమ ప్రాంతంలో తొలిసారిగా ఊపిరితిత్తు సమస్యలపై వైద్యనిపుణుల్లో అవగాహన కోసం “లంగ్ టాక్స్” అనే సదస్సును నిర్వహించారు. ఆదివారం కిమ్స్ సవీరా ఆస్పత్రి ఆధ్వర్యంలో నగరంలోని సప్తగిరి సర్కిల్లోని అలెగ్జాండర్ లగ్జరీ హోటల్‌లో నిర్వహించిన ఈ సదస్సును జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ “లంగ్ టాక్స్” సదస్సుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సదస్సును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యులు వారి విధి నిర్వహణతోపాటు సేవాభావంతో కూడా పనిచేయాలని, మారుమూల ప్రాంతాల్లోని వారికి వైద్య సేవలు అందించాలన్నారు. సాధారణంగా ఊపిరితిత్తుల సమస్యలు వచ్చాయంటే హైదరాబాద్ లేదా బెంగళూరుకే చికిత్సల కోసం వెళ్లారని, కానీ ఆయా నగరాలకు దీటుగా రాయలసీమలోని అనంతపురంలో కూడా అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయని ఈ సదస్సు ద్వారా వైద్యులకు కూడా తెలియజేశారు. ఈ సదస్సులో ప్రధానంగా ఊపిరితిత్తుల్లో వచ్చే పలు రకాల సమస్యలు, వాటికి నిర్ధారణ పరీక్షలు, చికిత్సా విధానాలపై ఇందులో విస్తృతంగా చర్చించారు. ఇంటర్‌స్టిషియల్ లంగ్ డిసీజ్ (ఐఎల్‌డీ), క్షయ (టీబీ), ఊపిరితిత్తుల క్యాన్సర్లు తదితర సమస్యలు ఎందుకు వస్తాయి, వాటి నిర్ధారణకు ఎలాంటి పరీక్షలు ఉన్నాయనే అంశంపై జనరల్ ఫిజిషియన్లు, పల్మనాలజిస్టులు, ఎనస్థీషియాలజి స్టులు, క్రిటికల్ కేర్ విభాగం నిపుణులు, పీజీ విద్యార్థులు తదితరులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కిమ్స్ ఆస్పత్రుల సీఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు, కిమ్స్ సవీరా ఆస్పత్రి ఎండీ ఎస్‌వీ కిశోర్‌రెడ్డిల మార్గదర్శకత్వంలో ఈ సదస్సు జరిగింది. హైదరాబాద్‌లోకి కొండాపూర్ కిమ్స్ ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ పల్మనాలజిస్టు డాక్టర్



ఎన్.శుభకర్, కిమ్స్ సవీరా ఆస్పత్రికి చెందిన డాక్టర్ యశోవర్ధన్ మంగిశెట్టి, డాక్టర్ రవిశంకర్ తదితరులు వివిధ వైద్యవిధానాలు, ఊపిరితిత్తుల సమస్యలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి వైద్యులు, వైద్యవిద్యార్థులు, పీజీ విద్యార్థులు హాజరయ్యారు.

## గ్రామ అభివృద్ధి సేవలో మురళీమోహన్ రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి మండల పరిధిలోని పులి పొద్దుటూరు గ్రామ అభివృద్ధిలో సేవలో గ్రామ ప్రజలతో కలిసి టిడిపి నాయకులు పొలిమేర మురళీమోహన్ రెడ్డి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతినిత్యం కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే త్రాగునీరు సమస్య ఉండటంతో నూతనంగా పైప్లైన్ ఏర్పాటుచేసి త్రాగునీరు అందించే దిశగా కొళాయి ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# క్రీడా పోటీల బహుమతులు ప్రదానం చేసిన అడిషనల్ ఎస్పీ

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని తరిమెల గ్రామంలో ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానోత్సవానికి అనంతపురం అడిషనల్ ఎస్పీ మల్లికార్జున వర్మ ,అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతో పాటు ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని అనంతపురం అడిషనల్ ఎస్పీ మల్లికార్జున వర్మ తెలియజేశారు. శింగనమల ఎస్సై శరత్ చంద్ర, సర్పంచ్ బిల్లగండ్ల ఓబులేసు ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మారుమూల ప్రాంతమైన తరిమెలలో క్రీడా పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. యువతలోని ప్రతిభను గుర్తించేందుకు ఈశా ఫౌండేషన్ వారి కృషి సంతోషకరమని తెలియజేశారు. క్రీడలలో 22 జట్లు పాల్గొని తమ ప్రతిభను



కనపరిచాయని తెలిపారు. ఓటమి గెలుపుకు పునాదిగా మలుచుకోవాలని,ఆ ధైర్య పడకుండా ముందుకు వెళ్లాలని తెలియజేశారు. వాలీబాల్ పోటీలలో మొదటి బహుమతి తరిమెల, రెండో బహుమతి ఆగలి,మూడవ బహుమతి గార్లదిన్నె, నాలుగవ బహుమతి యంయంపల్లి కైవసం చేసుకున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశా ఫౌండేషన్ సభ్యులు, యువత,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడిపై పెట్టిన అక్రమ కేసును

# ఉపసంహరించుకున్న హాస్టల్‌వార్డెన్

– పాత్రికేయులకు బహిరంగ క్షమాపణ చెప్పిన హాస్టల్‌వార్డెన్

కదిరి, మేజర్‌న్యూస్ : ఈ నెల 14వ తేదీన నల్లచెరువు మండల సూర్య దినపత్రిక పాత్రికేయుడిపై నల్లచెరువు బీసీ హాస్టల్‌వార్డెన్ లక్ష్మీనారాయణ పోలీస్‌స్టేషన్ నందు ఫిర్యాదు చేసి అక్రమ కేసు బనాయించారు. ఆదివారం సాయంత్రం నల్లచెరువు పోలీస్ స్టేషన్‌లో బీసీ హాస్టల్‌వార్డెన్ లక్ష్మీనారాయణ పాత్రికేయుడిపై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకొంటున్నట్లు నల్లచెరువు ఎస్ఐ మక్బూల్ బాషాకు లిఖిత పూర్వకంగా ఏపీయూడబ్ల్యూజే యూనియన్ కదిరి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా యూనియన్ నాయకులు ఫారుక్ సమక్షంలో వినతిని అందజేశారు. తాను పాత్రికేయుడి పట్ల చేసినపొరపాటు చేశానని,చేసితప్పుకు బహిరంగ క్షమాపణ చెబుతున్నట్లు హాస్టల్‌వార్డెన్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సమాజంలో పాత్రికేయుల పాత్ర అమోఘమని, ఇక నుండి తాను వారి పట్ల సన్నిహితంగా మెలుగుతానని వార్డెన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ



మక్బూల్‌బాషాతో పాటు ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు, పాత్రికేయులు శివ,శీనా, ఆంజి, విజయ్, సతీష్, లక్ష్మీపతి, రఘు, పోలీసులు పాల్గొన్నారు.

# భక్త కనకదాసు జయంతికి తరలిరావాలి

**- మంత్రి సవితమ్మ**



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేయబట్టబోతున్న భక్త కనకదాసు జయంతి వేడుకలను విజయవంతం చేసుకోవడానికి పెద్ద ఎత్తున తరలి రావాలని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాష్ట్ర బీసీ చేనేత శాఖ మంత్రి సవితమ్మ పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ 18వ తేదీ సోమవారం అనంతపురంలోని కేటీఆర్ ఫంక్షన్ హాల్ నందు కురుబ కులస్తుల కుల దైవమైనటువంటి భక్త కనకదాస 537వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వము అధికారికంగా నిర్వహిస్తున్నందున ఈ కార్యక్రమానికి కురుబ కులస్తులు ఇతరులు విరివిగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి కురుబ కులానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు ఎంపీ పార్థసారథి, కర్నూలు ఎంపీ నాగరాజు, కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, ఇతర నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు, కలెక్టరు, బీసీ సంక్షేమ అధికారులు, ఈ కార్యక్రమంలో పాల్గొని జయంతిని అధికారిక పూర్వకంగా నిర్వహిస్తున్నామని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కవి సమ్మేళనం

**- గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గ్రంథాలయంలో కవి సమ్మేళనం ఘనంగా గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి, పాఠకులు విద్యార్థుల నడుమ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన గ్రంథాలయ శాఖలో ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాన్ని వారు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా 4వరోజు గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కవి జే నాగరాజు హాజరు కావడం జరిగింది. తదుపరి వారు గ్రంథాలయం గురించి పద్యం రూపంలో పాఠకులకు, విద్యార్థులకు వివరించడం జరిగింది. విద్యార్థులు కూడా ఈ కవి సమ్మేళనంలో పాల్గొని తమదైన శైలిలో కవిత్వమును పాడారు. వక్తృత్వపు లో చంద్రయాన్ టు గురించి వివరించడం జరిగిందని తెలిపారు. ఈ వక్తృత్వపు పోటీలకు 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది శివమ్మ, రమణ నాయక్, గంగాధర్, కవులు, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## తిరుమలకు పాదయాత్ర... భక్తులకు అన్నదానం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** కలియుగ దైవమైన తిరుమల వెంకటేశ్వరుని మొక్కు బడులను తీర్చుకో వడానికి సోమందేపల్లి నుండి తిరుమల తిరుపతి వెంకటేశ్వరుని భక్తాదులకు ఆదివారం గ్రామ పెద్దలు రమాకాంత్ రెడ్డి, గోవిందమ్మ గారి శ్రీనివాసులు, అంగజాల పెద్ద నరసింహులు, ఇమామ్ వలి, గూడూరు రమేష్, సాయిరాం, పల్లె భాస్కర్, అంగడి బాలాజీ, మురళి, డిబి అశోక్, దేవాంగం శివప్రసాద్, కురుబ కృష్ణ, పాల శ్రీధర్, ఆర్యవైశ్యులు తదితరులు పాదయాత్రగా వెళ్తున్న భక్తాదులకు అన్నదానం ఏర్పాటు చేసి వారు తిరుమల చేరుకోవడానికి ఏర్పాట్లపై అడిగి తెలుసుకుని తమ సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు.

## కార్పెంటర్స్, పెయింటర్స్ సమస్యల పరిష్కారమే లక్ష్యం

**- నూతన కమిటీ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** కార్పెంటర్స్ అండ్ పెయింటర్స్ సమస్యల పరిష్కారమే మా లక్ష్యము అని నూతన కమిటీ వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్పెంటర్స్, పెయింటర్స్ యూనియన్ పెద్దలను కలిసి సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో సమస్యలపై తీవ్రంగా చర్చించి సమస్యల పరిష్కారానికి ఐక్యమత్యంతోనే మార్గం సుగమం అవుతుందని తెలిపారు. తదుపరి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ నూతన కమిటీలో కార్పెంటర్ అధ్యక్షులుగా కే. శివ, ప్రధాన కార్యదర్శిగా కే.నంజుండ చారి, పెయింటర్ అధ్యక్షుడుగా గద్దం రాజు, కోశాధికారిగా సాయిరాజును ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. పట్టణంలో ఏ సమస్య అయినా ఎదురైనప్పుడు కలిసికట్టుగా చర్చించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సమన్మయంతో, ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు.

## టీడీపీ మంచి నాయకుడిని

# కోల్పోవడం దురదృష్టకరం

**-టిడిపి నాయకులు-నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి ఘన నివాళి**

**ధర్మవరం మేజర్ న్యూస్:** చంద్రగిరి మాజీ శాసనసభ్యుడు తెలుగుదేశం పార్టీ నాయ కుడు నారా రామ్మూర్తి నాయుడు ఆకస్మిక మృతి దురదృష్టకరమని, పార్టీకి తీరని నష్టమని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య పేర్కొన్నారు. ధర్మవరం పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఆదివారం నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కాటమయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తీవ్ర సంక్షోభంలో ఉన్న సమయంలో నారా చంద్రబాబు నాయుడు నారా రామ్మూర్తి నాయుడు కృష్ణార్జునులుగా తెలుగుదేశంపార్టీని ముందుండి నడిపించారన్నారు. నారా రామ్మూర్తి నాయుడు చంద్రగిరి శాసనసభ్యునిగా ఉన్న సమయంలో చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని గుర్తు చేసుకున్నారు.ఆయన చేసిన సేవలు తెలుగుదేశం పార్టీ ఎన్నటికీ మరువదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పరిశే సుధాకర్ నాగూర్ హుస్సేన్, శ్రీశైలం పురుషోత్తం గౌడ్, పోతుకుంట లక్ష్మన్న, రాళ్లపల్లి షరీఫ్, మారుతీ రెడ్డి, గోసల శ్రీరాములు, రామకృష్ణ, బిబి తదితరులు పాల్గొన్నారు.




## గ్రంథాలయ వారోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వగ్రామం వెంకటాపురం గ్రామంలోని నివాసంలో ఆదివారం గ్రంథాలయ అధికారి వెంకటేష్, మండల టిడిపి నాయకులు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు రాప్తాడు శాసనసభ్యురాలు శ్రీమతి పరిటాల సునీతమ్మ ను ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ వారోత్సవాలు గురించి, గ్రంథాలయాల పనితీరు గురించి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, మాజీ ఎంపీపీ పరందామయాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకుడు గుర్రం శ్రీనివాసులు, గోరంట్ల రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## నారా రామ్మూర్తి నాయుడు మృతి పార్టీకి తీరని లోటు



**-నివాళులర్పించిన పరిటాల శ్రీరామ్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరడు చంద్రగిరి మాజీ శాసన సభ్యులు నారా రామ్మూర్తి నాయుడు మృతి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఆదివారం అనంతపురంలోని క్యాంపు కార్యాలయం నందు నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అయన పవిత్ర ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఆయన ఆకాంక్షించారు. ఎమ్మెల్యేగా చంద్రగిరి నియోజకవర్గానికి ఎనలేని సేవ అందించాలని అటువంటి వ్యక్తి భౌతికంగా లేకపోయినప్పటికీ నియోజకవర్గ ప్రజల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. నివాళులర్పించిన వారిలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## పరిటాల రవీంద్ర జలశుద్ధి కేంద్రం ప్రారంభం



**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని నసనకోట గ్రామంలో పరిటాల రవీంద్ర జల శుద్ధి కేంద్రం పునః ప్రారంభించడం జరిగింది. ఎంఎల్ఏ శ్రీ పరిటాల సునితమ్మ ఆదేశాలు మేరకు టీడీపీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ రామమూర్తి నాయుడు చేతులు మీదగా ఆదివారం జలశుద్ధి కేంద్రం ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పంచాయతీ సర్పంచ్ లలితమ్మ, వైస్ సర్పంచ్ గంగాధర్ నాయుడు, కేబి రామాంజనేయులు, సి సుధాకర్ తో పాటు గ్రామం లోని టీడీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మకు కృతజ్ఞతలు

**- డివి ఆంజనేయులు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా సోమందేపల్లి మండల నాగి నాయని చెరువు గ్రామస్థుడైన డివి ఆంజ నేయులకు వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితు లైనందుకు బిసి సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మకు ఘనంగా సన్మానించారు. ఆదివారం డివి ఆంజనేయులు, రాష్ట్ర వాల్మీకి కార్పోరేషన్ డైరెక్టర్ గా తనని కూటమి ప్రభుత్వం నియమించగా, పెనుకొండలోని మంత్రి సవితమ్మ నివాసంలో కలిసి, మంత్రికి పూల మాలలు వేసి, శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగ మంత్రి మాట్లాడుతు కష్టపడిన ప్రతి కార్యకర్తకు తేదేపా గుర్తిస్తుందని, జెండా మోసిన ప్రతి ఒక్కరికి న్యాయం చేసేదే తేదేపా అని, పార్టి కోసం అహర్నిశలు కష్టపడి పని చేసినందుకు ఈ పదవి మీకు వరించిందని, ఏ స్వార్ధం లేకుండా, నిస్వార్ధంగా పని చేసే ప్రతి కార్యకర్తకు,నాయకుడికి పదవులు అవే వస్తాయన్నారు. అనంతరం రాష్ట్ర వాల్మికి కార్పోరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులుకు స్వీట్ తినిపించి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి వాల్మీకుల అభివృద్ధి కోసం అహర్నిశల కృషి చేయాలని తెలియజేశారు.

# నల్లచెరువు బీసీ హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణపై కేసు నమోదు చేయాలి

**– జివి హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంప్రసాద్ నాయక్**

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లచెరువు సూర్య పాత్రికేయుడు పై దుర్భాషలాడిన నల్లచెరువు మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహం వార్డెన్ లక్ష్మీ నారాయణ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర జి వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాంప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు.పేద విద్యార్థుల సక్రమంగా సదుపాయాలు కల్పించకపోవడంలో విఫలమయ్యారని ఆరోపించారు. విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను పత్రికలో ప్రచురిస్తే వార్డెన్ జీర్ణించుకోలేక వ నడిరోడ్డు పై నాన్న దుర్భాషలాడి పోలీస్ స్టేషన్లో కేసు పెట్టిన హాస్టల్ వార్డెన్ పై సైతం కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో విలేకరులు అన్యాయాలు అక్రమాలు జరుగుతున్న చోట అధికారులకు ప్రభుత్వానికి తెలియజేయడానికి వార్త కథనాల రూపంలో తెలియజేసి పేద విద్యార్థుల సౌకర్యాల మెరుగుపరిచి వారి అభ్యున్నత కోసం కృషి చేయడం జరుగుతుందని, వార్డెన్ లక్ష్మీనారాయణ వాటి పట్ల జాగ్రత్త పడా ల్సింది పోయి, సహించలేక అక్రమ కేసులు బనాయిం చడం సరికాదన్నారు. మూడు, నాలుగు హాస్టల్లో ఇన్చార్జిలుగా ఉంటూ విద్యార్థులకు నాసిరకం భోజనం వడ్డిస్తూ విద్యార్థులు కడుపు కొడుతున్నారని ఇతనిపై విచారణ నిర్వహించి సస్పెండ్ చేయాలని జీవీహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.

# గార్లదిన్నె గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు



గార్లదిన్నె మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయం నందు 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా చిత్ర లేఖనం పోటీలను నిర్వహించిన గ్రంథాలయం అధికారి శిరీష. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అలాగే చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కథల పుస్తకాలు చదివించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ,గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# గృహప్రవేశం కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర ,మేజర్ న్యూస్‌బి తెదేపా నాయకుడు మంజునాథ్ గృహప్రవేశం కార్యక్రమం ఆదివారం కర్ణాటకలోని తుమకూరు పట్టణం లో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మాజీ ఎమ్మెల్సీ గుండుమల హాజరయ్యారు. తొలుతగా తన ఆహ్వానం మన్నించి గృహప్రవేశ కార్యక్రమానికి వచ్చిన గుండుమల తిప్పే స్వామికి మంజునాథ్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం గుండుమల ఆయనకు గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, మీడియా కోఆర్డినేటర్ రవి, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, తెదేపా నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రామ్మూర్తి నాయుడు మరణం బాధాకరం



మడకశిర, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు తన తనయుడు రామ మూర్తి మరణ వార్త చాలా బాధాకరమని స్థానిక శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు తెలిపారు.ఆదివారం ఆయన సొంత గ్రామమైన నారావారి పల్లి గ్రామం లో అంత్యక్రియలు కార్యక్రమం చేపట్టారు. ఈ అంత్యక్రియ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు ఎమ్మెస్ రాజు పాల్గొని, రామ్మూర్తి నాయుడు భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.

# గ్రంథాలయంలో పుస్తక పఠనం



కదిరి, మేజర్ న్యూస్ :జాతీయ 57వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఆదివారం పట్టణంలోని స్థానిక కదిరి శాఖ గ్రంథాలయం నందు పుస్తక పఠనం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల చేత పుస్తక పఠనంతో పాటు దినపత్రికలను చదివించినట్లు గ్రంథాలయ అధికారి కృష్ణ రెడ్డి తెలిపారు. గ్రంథాలయంలో కథలు, ఆధ్యాత్మిక, పురాణాల కథలు, తో పాటు వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది చాంద్ బాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వైసీపీ నాయకులను అరెస్ట్ చేయడం హర్షనీయం

**– కదిరి జనసేన నాయకులు**



కదిరి, మేజర్ న్యూస్ : వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకుల ప్రోత్సాహంతో సోషల్ మీడియా కార్యకర్తలు మహిళలు, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ల పై అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిని అరెస్టు చేయడం హర్షనీయమని జనసేన కదిరి ఇంచార్జ్ భైరవ ప్రసాద్, సీనియర్ నాయకులు, బ్లూ మూన్ విద్యాసంస్థల చైర్మన్ మంచు శివశంకర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీకి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలు అసాంఘిక కార్యకలాపాలు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి వ కొణిదెల పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, కుటుంబ సభ్యులపై అసభ్యకరమైన పోస్టు పెడితే పైశాచిక ఆనందాన్ని పొందుతున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వం కొరడా ఝులిపిస్తూ అటువంటి వారిపై కేసులు నమోదు మంచి పరిణామంగా పేర్కొన్నారు. దీన్ని సహించని వైఎస్ఆర్సీపీ నాయ కులు అసత్యాలు ప్రచారం చేస్తూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని దాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం మా వైఎస్సార్సీపీ పార్టీ నా కులపై , కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని వాపోతున్నారు. జగన్ రెడ్డి తన పెయిడ్ సోషియల్ మీడియా అడ్డం పెట్టుకొని సొంత చెల్లి ,తల్లిపై అసభ్యకరమైన పోస్టు పెట్టిస్తున్నరని, అంతే కాకుండా న్యాయ వ్యవస్థలపై కూడా ఈ పేటీఎం బ్యాచ్ వదల లేదు. అందుకే రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొల్పాలి అంటే ఇటువంటి అసభ్యకరమైన పోస్టు పెట్టిన వారిపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న తీరు హర్షించదగిన పరిణామం అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజల సమస్యల పరిష్కారం పోటీ పడాలి తప్ప రాజకీయ నాయకుల కుటుంబ సభ్యులపై నీచాతి నీచంగా పోస్టులు పెట్టడం సభ్య సమాజానికి సిగ్గు చేటు ఇటువంటి సోషల్ మీడియాకు నేతృత్వం వహిస్తున్న జగన్ రెడ్డి, సజ్జల రామకృష్ణ రెడ్డి , సజ్జల భార్గవ్ రెడ్డి సిగ్గుతో తలదించు కోవాలని భైరవ ప్రసాద్ విమర్శించారు. ప్రభుత్వ లోపాలు ఉంటే వ్యక్తిత్వ హననం చేయకుండా సహేతుకంగా విమర్శ చెస్తే సరిదిద్దుకుం టామని అలా కాకుం డా కుటుంబ సభ్యుల పైన అసభ్యకరంగా నీచాతి నీచంగా బూతులు తిడుతూ పెట్టడం యెంత వరకూ సమంజసం అని , ఏ పార్టీ వారైనా వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని కోరారు.స ౕమావేశంలో నాయకులు చలపతి, చిన్నపరెడ్డి, కుటాల లక్ష్మణ, రమణ, రాజేంద్ర ప్రసాద్, చౌదరి, కేవీ రమణ, రవీంద్ర నాయక్, ప్రతాప్, గంగరాజు, శ్రీనివాసులు, నాగరాజు,నాగభూషణం,రామ్మోహన్,సోమశేఖర్,అంకాలప్పా, శ్రావణ్ కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మానసిక, శారీరక వికాసం..



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : యోగాతో విద్యార్థులకు మానసిక శారీరక వికాసం తో పాటు మానసిక ఒత్తిడి తగ్గి ఏకాగ్రత పెరుగుతుంది. ప్రతి విద్యార్థి యోగా సాధన చేయాలని సత్యసాయి జిల్లా బాలల సంరక్షణ విభాగ కౌన్సిలర్ శివ లలిత స్థానిక కేజీబీవీ విద్యార్థినులకు సూచించారు. ఆదివారం స్థానిక కేజీబీవీలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సుధా వరలక్ష్మి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి మహేష్ ఆదేశాల మేరకు బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా యోగా డే నిర్వహించారు. ఈ సందర్భంగా శివలలితా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అనవసరపు ఆందోళనలతో మానసిక ఒత్తిడికి గురికాకుండా ఇష్టంగా విద్య నభ్య సారించాలన్నారు. ఏకాగ్రతతో చదివి పాఠ్యాంశాలను అర్థం చేసుకుని మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయి చేరుకోగలరన్నారు. బాలల సంరక్షణ సంక్షేమం కోసం ప్రభుత్వాలు పలు చర్యలు చేపట్టిందన్నారు. బాలల హక్కుల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వాటిని సోదాహరణంగా వివరించారు. నిరక్షరాస్యత, పేదరికం వివిధ కారణాల వలన బాల్య వివాహాలకు పెద్దలు ప్రయత్నించిన వాటి నిరోధానికి విద్యార్థులు, బాలికలు తీసుకోవాల్సిన చర్యల గురించి, వాటి కి సాయం అందించే ప్రభుత్వ విభాగాల గురించి వివరించారు. పరిచయం ఉన్నవారు, అపరిచితులు ఏదైనా సమస్య కల్పించిన ఎవరిని సంప్రదించాలో వంటి వాటిని విద్యార్థులకు వివరించారు. యోగా సాధన వలన కలిగే సత్ఫలితాలను గురించి తెలిపారు. అనంతరం విద్యార్థులతో యోగాసనాలు వ్యాయామాలు చేయించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణను సస్పెండ్ చేయాలి : సిపిఐ



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** నల్లచెరువు మండల సూర్య దినపత్రిక పాత్రికేయుడు పై దుర్భాషలాడిన హాస్టల్ వార్డెన్ లక్ష్మీ నారాయణ ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేయాలని సీపీఐ పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి అంజనేయులు డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిపిఐ పుట్టపర్తి నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు, ఒడిసి మండల కార్యదర్శి చలపతి, రైతు సంఘం జిల్లా నాయకులు పూల శ్రీనివాసులు, మండల సిపిఐ సహాయ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గం లోనూ వార్డెన్ లక్ష్మీ నారాయణ ఎక్కడ విధులు నిర్వహించిన విద్యార్థుల పొట్ట కొట్టడమే తప్ప అవినీతి అక్రమాలు చేయడమే తప్ప విద్యార్థు లను బాగా చూసుకునే పరిస్థితి లేదని, రెండు నెలల కిందట కూడా ఒడిసి మండలం గౌనుపల్లి లో ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న సందర్భంలో విద్యార్థులకు సరిగా భోజనం పెట్టడం లేదని విద్యార్థులు స్వయంగా ప్లేట్లు తీసుకొచ్చి రోడ్డెక్కిన పరిస్థితి ఉందన్నారు. ఆ సందర్భంలో కూడా రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా పోవడం జరిగిందని, అక్కడి నుంచి హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణ బదిలీ చేశారన్నారు. అయినా కూడా హాస్టల్ వార్డెన్ మార్పు రాలేదని, అతనిపై చర్యలు తీసుకోవాలన్నారు. హాస్టల్లో విద్యార్థులకు ఆహారం అందివ్వాలని ఎవరైనా అడిగితే వారి నిర్ణయక పద్ధతుల్లో బెదిరించి, అనేక రకాలుగా దౌర్జన్యం చేయడం జరుగుతుందని, ఇలాంటి వారి పైన అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విధంగా అతను విద్యార్థులు లేకున్నా కూడా అక్రమ పద్ధతుల్లో వార్డెన్ పోస్ట్ సంపాదించారని దీనిపైన సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న హాస్టల్ వార్డెన్ లక్ష్మీనారాయణ పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

# మృతి చెందిన తండ్రి కూతుళ్లకు సంతాప సభ

**-పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయులు రమేష్ ఇటీవల పెనుకొండ సమీపంలో గుట్టురు వద్ద జరిగిన ప్రమాదంలో రమేష్ తో పాటు పాటు అతని కూతురు సాయి భవిత ఇటీవల మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆకస్మిక మరణం పట్ల ఆదివారం ధర్మవరం పట్టణంలో కాలేజీ గ్రౌండ్ మైదానంలో బాస్కెట్బాల్ ఆవరణంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సంతాప సభలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయ చంద్రా రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా 1992 - 1993 రమేష్ తో పాటు చదువుకున్న 10వ తరగతి బ్యాచ్ మిత్ర బృందం, సహచర వ్యాయామ ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, బాస్కెట్బాల్, ఫుట్ బాల్ , క్రికెట్ క్రీడాకారులు, హాజరై వారి చిత్ర పటాలకు పుష్ప మాలల తో నివాళులు అర్పించారు జి. తమ సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలియజేసి, భవిష్యత్తులో రమేష్ కుటుంబ సభ్యులకు అండదండలుగా ఉంటామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రామకృష్ణ నాయక్, వెంకట కిషోర్, శ్రీనివాసులు, నారాయణస్వామి, బాస్కెట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి వాయల్పాడు హి దయ తుల్లా, వ్యాయామ ఉపాధ్యాయులు ఓబులేసు, ఆకులేటి రమేష్, రఘునాథ్ రావు, నాగేంద్ర, శివ కృష్ణ, గోవిందు, రమేష్, 1992 ..1993 మిత్ర బృందం రాయపాటి రామకృష్ణ, జయం రాఘవ, కేశగాల్ల రంజిత్ కుమార్, సాకే రవికుమార్, అన్నం మల్లికార్జున, జింక గిరి, రామ్మోహన్ నాయుడు, గోల్డ్ హిద్దు,బొగ్గు వెంకటేష్, బిల్లే ప్రసాద్, మైఖేల్, దామోదర్, బాబా, మల్లికార్జున, కపాడం శ్రీనివాసులు, గుర్రం రామాంజనేయులు, రమణారెడ్డి, రామచంద్ర, హాకీ కోచ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు...

# నేడు ఆశా వర్కర్ల ధర్నాను విజయవంతం చేయండి

**-సిఐటియు పిలుపు**

**ధర్మవరం మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో సోమవారం కలెక్టరేట్ వద్ద ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐటియు నాయకులు జేవి రమణ ఎస్ హెచ్ బాస, అయూబ్ ఖాన్ మాట్లాడారు. ఆశా వర్కర్ల సమస్యల కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా సోమవారం సత్యసాయి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాలు చేపట్టినట్లు వారు తెలిపారు.ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఆశా రిజిస్టర్లు ప్రభుత్వమే ఇవ్వాలి అని ,ఆశా వర్కర్లకు సంబంధం లేని పనులు చేయించరాదని, ఆశా వర్కర్ల నియామకంలో రాజకీయ జోక్యం ఉండరాదని వారు పేర్కొన్నారు. సెలవులు, ప్రమోషన్లు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవోను వెంటనే విడుదల చేయాలని ,కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఖాళీ పోస్టులను




భర్తీ చేయాలని, ఏ.ఎన్.ఎం పోస్టుల భర్తీలు ఆశా వర్కర్లకు వెయిటేజ్ ఇవ్వాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ జీవో ఇవ్వాలని, వేతనంతో కూడిన మేటర్నిటీ లీవ్ జీవోను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సోమవారంజరగబోయే ధర్నాకు ప్రతి ఒక్క ఆశ వర్కర్ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ ఇర్ఫాన్, ఆశా వర్కర్ యూనియన్ నాయకురాలు నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న బండి క్రిష్టప్ప



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** మూడుముళ్లతో ముడిపడిన మీ వివాహ బంధం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో సాగాలని రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆ సేవా సమితి కార్యదర్శి ఎన్ టి సిద్దప్ప, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప సభ్యులతో కలిసి పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొండాపురం దుగ్గప్ప వారి పెళ్లి ఆహ్వానం మేరకు ఆదివారం రాయదుర్గం మండలం 74ఉడే గోళం మద్దాన్నిశ్వర స్వామి దేవాలయంలో జరిగిన అనిల్ కుమార్, గోపిచందన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం వద్ది వారి వివాహ ఆహ్వానం మేరకు రాయదుర్గం పట్టణం సీతా రామాంజనేయులు కళ్యాణ మండపం లో జరిగిన కిరణ్ కుమార్, నిఖిత ల వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులకు తన సుభాసిస్సులు అందించారు. అనంతరం రేకులకుంట వారి పెండ్లి ఆహ్వానం మేరకు పట్టణంలోని నేషనల్ కన్వెన్షన్ కళ్యాణ వేదికలో జరిగిన దీప్తిరత్న, సాయిరాఘవేంద్ర కళ్యాణం లో పాల్గొని నూతన వధూవరులను దీవించారు. ఈ నేపథ్యంలో మేస్త్రి పెన్నయ్య వారి వివాహ ఆహ్వానం మేరకు రాయదుర్గం మండలం మల్లేపల్లి గ్రామంలో జరిగిన కళ్యాణ వేదిక లో పాల్గొని నూతన దంపతులు త్రివేణి, రమేష్ లను ఆశీర్వదించారు. అనంతరం పెద్దమడి వారి పెళ్లి ఆహ్వానం మేరకు బళ్లారి పట్టణం లోని అల్లం భవన్ భవనంలో జరిగిన పెళ్లి వేడుకలకు హాజరై వధూవరులు అమూల్య, జీవన్ కుమార్ రెడ్డి లను దీవించారు. ఈ నేపథ్యంలో శ్రీరామ్ వారి పెళ్లి ఆహ్వానం మేరకు బళ్లారి పట్టణంలోని జగద్గురు కొట్టూరేశ్వర స్వామి కళ్యాణమండపంలో జరిగిన వివాహ శుభకార్యంలో పాల్గొని నూతన దంపతులు లక్ష్మీ శ్రీ, శ్రీకాంత్ లను దీవించారు. ముందుగా నూతన దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపి మీ వివాహ బంధం రాబోవు తరాలకు ఆదర్శం కావాలని ఆయన వధూవరులకు తెలిపారు. మీ ఈ నూతన జీవన ప్రయాణంలో ఎలాంటి పొర పొచ్చులు లేకుండా మీ వివాహ బంధం సౌఖ్యంగా ఉండాలని సుఖంగా జీవించాలని ఆయన వధూవరులకు ఆశీస్సులు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో ఆయన వెంట ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయ వెంకటేశులు, సభ్యులు అజయ్ టైలర్ రఘు, మిత్రుడు వడ్డే వెంకటేశులు ఉన్నారు.

## పేదలకు గ్రామాల్లో
# 3సెంట్లు స్థలం ఇవ్వాలి

**- రాష్ట్ర కార్యదర్శి బి కేశవరెడ్డి డిమాండ్**



**కూడేరు, మేజర్ న్యూస్ :** పేదలకు ఇళ్ల స్థలాలు ఇల్లు నిర్వాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 18వ తేదీన సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ వార్డు సచివాలయంల వద్ద పేదలతో వ్యక్తిగత అర్జీలు అందించే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కూడేరు మండల కేంద్రంలోని విజ్ఞేశ్వర కాలనీ యందు సిపిఐ నాయకులు ఆదివారం ఇంటింటికి తిరుగుతూ పర్యటించి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికలు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో 3 సెంట్లు పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, రాష్ట్ర కార్యదర్శి బి కేశవ రెడ్డిలు డిమాండ్ చేశారు. ఈ నెల 18 న సిపిఐ, వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు లో పేదల తో కలిసి ఇళ్ల స్థలాలకు వ్యక్తిగత అర్జీలను 18వ తేదీ గ్రామ వార్డ్ సచివాలయాల్లో అందించాలని కోరారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి 5నెలలు పూర్తి కావస్తున్నప్పటికి ఇళ్ల స్థలాలు గురించి మాట్లాడటం లేదన్నారు. ఇప్పటికి గ్రామాల్లో, పట్టణాల్లో ఇళ్ల స్థలాలు లేని పేదలు కోకొల్లలుగా వున్నారని సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్ అన్నారు. కూడేరులో ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి కేశవరెడ్డి, సిపిఐ మండల పార్టీ కార్యదర్శి నారాయణమ్మ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మరియు సిపిఐ కుడేరు మండలం ఇన్చార్జి పార్వతి ప్రసాద్, సిపిఐ సీనియర్ నాయకులు రమణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకర్మ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెరుగు సంగప్ప, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మల రాయుడు, రైతు సంఘం నాయకులు ప్రసాద్, మహిళా సమాఖ్య నాయకులు వరలక్ష్మి, లతా, వెంకటలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మెస్ చార్జీలను
# వెంటనే విడుదల చేయాలి

**- పీడీఎస్‌యూ మల్లెల ప్రసాద్**

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న ఎస్సి,బీసీ ఎస్టీ మైనారిటీ విద్యార్థులకు గత ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కణేకల్ పట్టణంలో సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వసతి గృహాలు 2733 ఉన్నాయి. వీటిలో మూడు లక్షల 13,695మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు పూర్తి కావస్తున్న వీరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన మెస్ చ్చార్జీలు నేటి వరకు విడుదల కాలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో నెల నెల ప్రభుత్వం నుంచి రావాల్సిన మెస్ బిల్లులు విడుదల కాకపోవడంతో ప్రతి నెలా అప్పులు చేసి హాస్టల్స్ నిర్వహించడం వార్డెన్లకు భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గత విద్యా సంవత్సరం మూడు నెలల వరకు కొన్ని హాస్టల్స్ కు బిల్లులు విడుదల కాలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం చలికాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో హాస్టల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి బెడ్ సీట్లు, మూడు జతల యూనిఫాము, ప్లేట్లు పెట్టెలు, బకెట్లు, జెగ్గులు కూడా అందించాలని, హాస్టల్ ల నిర్వహణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పక్కా రాష్ట్రం తెలంగాణలో లాగా ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు 2500మెస్ చార్జీలు పెంచి గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లు వెంటనే విడుదల చేసి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లకు అప్పుల బాధల నుండి ఉపశమనం కల్పించాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, కణేకల్ మండలం అధ్యక్షులు బాబా పక్రుద్దీన్, పీడీఎస్యూ నాయకులు ఖాజాపీర్, కార్తీక్, అనిల్, భీమేష్, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.



# అవార్డు గ్రహీతను సన్మానించిన మాజీ మంత్రి పల్లె



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ఆర్ ఎం పి వైద్యుడు డాక్టర్ నాగ భూషణ నాయుడు కు గత రెండు రోజుల క్రితం రాయచోటి లో సోమరాజులు ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రజాసేవలో నిమగ్నమై పలు విభాగాల్లో ప్రజలకు అందించిన సేవలను గుర్తించి మదర్ థెరిస్సా అవార్డు కు ఎంపిక చేసి వారి చేతుల మీదుగా అందజేయడం అభినందనీయమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. తన శిష్యుడు డాక్టర్ బుట్టి నాగభూషణం నాయు డు కు అవార్డు రావ డం పట్ల దృశ్యాలతో పూలమాలలు వేసి స్వాతి క్లినిక్ నందు ఆదివారం తెదేపా నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగానే మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు మన్నలు పొందాలని తన శిష్యుడు అవార్డు రావడం పట్ల ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాజకీయరంగంలో మరింత ముందుకు వెళ్లి మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. అవార్డు గ్రహీత మాట్లాడుతూ తన గురువు ఆరాధ్య దైవం చేతుల మీదుగా తనకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఎంత ఎదిగిన తన గురువుకు రుణపడి ఉంటానని తెలిపారు మాజీ మంత్రి పల్లె తన గురువు ఆశయాలను ముందుకు వెళ్లి ప్రజాసేవ చేయడానికి ముందు ఉంటానని గురువు ఆకాంక్ష ఆశయాల నెరవేర్చడానికి ఎల్లవేళలా ముందు ఉంటానని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శంకర్, సలాం ఖాన్, ఉత్తమ్ రెడ్డి, మారాలా చెన్నా రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ రెడ్డి, దుద్దుకుంట హనుమంత్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం రవికుమార్, అరవింద్ బాబు, మాజీ సింగల్ విండో డైరెక్టర్ ఎన్ నరసింహులు, పాల అంజనమ్మ సదాశివరెడ్డి, డి. సురేందర్ రెడ్డి, వి సుమిత్ర, డీలర్ శివారెడ్డి, ఎం శంకర, పాపారాయుడు, ఆటో భాష, నరసింహులు, నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణ...

## – ఏపీటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు




**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయ ఆర్థిక ప్రయోజనాలు.. మొండిబకాయల సాధన పలు సమస్యల పరిష్కారానికై ఏపీటీఎఫ్ ఉద్యమ కార్యాచరణ ప్రకటించింది. ఆదివారం స్థానిక ఉపాధ్యాయ భవన్లో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ ఆహ్వానం మేరకు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఉద్యోగ ఉపాధ్యాయ ఆర్థిక ప్రయోజనాలు మొండి బకాయిలపై ప్రభుత్వంలో చలనం లేనందున ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఉద్యమ కార్యచరణ ప్రకటించారు. డిసెంబర్ 16, 17 తేదీల్లో జిల్లా స్థాయిలో జనవరి మాసంలో రాష్ట్రస్థాయిలో పోరాటాలు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ, జిల్లా గౌరవాధ్యక్షులు వరప్రసాద్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి వెంకటరెడ్డి, జిల్లా పూర్వ అధ్యక్షులు రవీంద్ర, జిల్లా అదనపు కార్యదర్శి ఆంజనేయులు నాయక్, జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ అశోక్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు వజీర్ భాష, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిలర్ నరసింహులు,రాష్ట్ర కౌన్సిలర్ ఫక్రుద్దీన్(బెలుగుప్ప) బెలుగుప్ప మండల ప్రధాన కార్యదర్శి హుస్సేన్ పీరా, మున్సిపల్ శాఖ నుండి అధ్యక్షులు నారాయణ నాయక్, తిరుపాల్ నాయక్, ఆత్మకూరు శాఖ నుండి మల్లీనాథ్, పుట్లూరు ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, పామిడి ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి,అల్లా బకాష్(పామిడి),గుత్తి మండల శాఖ నుండి మస్తాన్ వలి, కళ్యాణ్ దుర్గం మండల ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, అధ్యక్షులు ఆదినారాయణ,గోవింద రెడ్డి, పెద్దపప్పూరు మండల అధ్యక్షులు గుర్రప్ప, వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన విద్యార్థి

# కుటుంబానికి న్యాయం చేయాలి

## – విద్యార్థి సంఘాల నేతల డిమాండ్

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి సాంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతూ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన బీటెక్ విద్యార్థి ప్రేమ్ సాయి కుటుంబానికి న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల నేతల డిమాండ్ చేశారు. అతని కుటుంబ సభ్యులతో కలిసి విద్యార్థి సంఘాల నాయకులు పుట్టపర్తి లోని సాంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలకు వచ్చారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం వారితో కొద్దిసేపు చర్చలు జరిపింది. విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రేమ్ సాయి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నేతలు పట్టుబట్టారు. చైర్మన్ లేరని మూడు రోజుల తర్వాత వస్తే మాట్లాడదామని చెప్పడంతో పోలీసులు జోక్యం చేసుకొని విద్యార్థి సంఘాల నాయకులను, మృతుని కుటుంబ సభ్యులను అక్కడ నుంచి పంపించి వేశారు. ఇదే సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. అదేవిధంగా కళాశాల ప్రాంగణంలోనే విద్యార్థిపై దాడి జరిగినట్లు తెలుస్తోందని, ఇందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు గాతీసుకోవాలన్నారు. కళాశాలలో ఇటువంటి దాడులు జరగకుండా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.



# స్మశాన వాటికలలోని కంపచెట్లను శుభ్రం చేయించిన సర్పంచ్

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని వెస్ట్ నరసాపురం పంచాయతీ లోని నాగులగుడ్డం,గురుగుంట్ల గ్రామాలలోని స్మశానవాటికలను జేసిబి సహాయంతో శుభ్రం చేస్తున్నట్లు సర్పంచ్ గుజ్జల వెంకటరాముడు,పంచాయితీ కార్యదర్శి మహాలక్ష్మి తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుజ్జల వెంకటరాముడు మాట్లాడుతూ నాగులగుడ్డం గ్రామంలోని స్మశానవాటిక పూర్తిగా కంపచెట్లు చెత్తా,చెదారంతో నిండిపోయి ఉండడంతో వాటిని పరిశుభ్రం చేసినట్లు తెలియజేశారు. స్మశాన వాటికలు కంపచెట్లతో నిండిపోయి ఎవరైనా మృతి చెందినప్పుడు స్మశానంలో పూడ్చాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు తమ దృష్టికి తీసుకరావడంతో కంపచెట్లను తొలగించి శుభ్రం చేస్తున్నామని తెలిపారు.



# ఘనంగా సిరివరం వెంకట్ రెడ్డి వర్ధంతి



గార్లదిన్నె మేజర్ న్యూస్ మండలం పరిధిలోని సిరి వరం గ్రామానికి చెందిన వెంకటరెడ్డి పదవ వర్ధంతి వేడుకలను ఆయన కుమారులు సుబ్బారెడ్డి డాక్టర్ వెంకటరామిరెడ్డి ఓబిరెడ్డి గంగాధర్ రెడ్డి వారి ఆధ్వర్యంలో శ్యామ్ గారి వెంకటరెడ్డి 12 వర్ధంతి వేడుకలను సొంత గ్రామంలో ఘనంగా నిర్వహించసాగారు వారు మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టి తమ కొడుకులను ఉన్నతమైన స్థానంలో చూడాలనేటువంటి సంకల్పంతో రెండో కుమారుడను డాక్టర్ మూడో కుమారుడను వి ఆర్ఎస్ డెవలపర్ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో చివరి కుమారు డ్డు సాఫ్ట్వేర్ కంపెనీ స్థాపించడం జరిగింది. ఆయన వర్ధంతి రోజున తమ సొంత గ్రామంలో ఇలా వర్ధంతి నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు రామాంజనేయులు సర్పంచి జగన్నాథ్ రెడ్డి ఎంపీటీసీ సురేందర్ రెడ్డి వైఎస్ఆర్ సి పి నాయకులు రంగారెడ్డి మిత్రులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చాలి

## – ఏపీటీఎఫ్ 1939 జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి



నల్లమాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చి ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన డి ఎ బకాయిలు చెల్లించి, 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం 1938 జిల్లా అధ్యక్షులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుస్తున్నట్లే ఉద్యోగ ఉపాధ్యాయులకు జీతాలు పెంచాలని బాధ్యత ప్రభుత్వాలపై వుందని, 12 వ పి ఆర్ సి.చైర్మన్ రాజీనామా చేసినందున వెంటనే పి ఆర్ సి.చైర్మన్ నియమించి, నిర్ణీత గడువులోగా నివేదిక ప్రభుత్వం తెప్పించుకొని వీలైనంత త్వరగా 12 వ పిఆర్సి ని అమలు చేయాలని కోరారు. ఇప్పటికే ఉద్యోగ, ఉపాధ్యాయులు పి ఆర్ సి ని అమలు చేసే జాప్యంతో ఒక పి ఆర్ సిని నష్టపోయారని బడా.హరిప్రసాద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు చేపట్టిన ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపి ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించినట్లే ఉపాధ్యాయుల జీతభత్యాలపై సమావేశాలు నిర్వహించి బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు.. ఎస్సై



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలం లో బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మల్లికార్జునరెడ్డి ఘాటుగా హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలోని పలు హొటళ్ల ను ఎస్ఐ తనిఖీ చేశారు. హొటల్ నిర్వాహకులు లిక్కర్ విక్రయాలు, హొటళ్లలో మద్యంను సేవింప చేయడం చేస్తే చర్యలు ఉంటాయని ఎస్సై నిర్వాహకులకు హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ఈరన్న



రొళ్ల మండలం న్యూస్: మండల పరిధిలో గల అగ్రహారం గ్రామంలోని దొడ్డలింగప్ప,గారి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన మడకశిర నియోజకవర్గం.మాజీ శాసనసభ్యులు ఈరన్న వారితో పాటు టీడీపీ సీనియర్ నాయకులు.ఈ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నూతన కళ్యాణమండపం ప్రారంభోత్సవానికి విచ్చేసిన రాజకీయ ప్రముఖులు



గార్లదిన్నె మేజర్ న్యూస్ : ఆదివారం గార్లదిన్నె కు చెందిన బండి ఆంజనేయులు నూతనంగా నిర్మించిన టీ. కన్వెన్షన్ ప్రారంభోత్సవానికి హాజరైన ఆలూరు సాంబశివారెడ్డి, ముంటిమడుగు కేశవరెడ్డి, వై.నారాయణరెడ్డి,నరేందర్ రెడ్డి ఎంపీపీ వెంకట్ నారాయణ కురవ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

## కేసు నమోదు చేసి విచారిస్తున్న పోలీసులు



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలో బీడుపల్లి గ్రామంలో అప్పుల బాధ తాళ లేక ఓ రైతు బలవన్మరణం చెందాడు. శ్రీనివాసులు అనే రైతు వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవాడు. కొంతకాలంగా పంటలు సాగుచేసిన నష్టాలు రావడం, అప్పులు పెరిగిపోవడంతో వాటిని తీర్చే మార్గం కనిపించక నిత్యం మదనపడేవాడు. ఈ క్రమంలో మన స్థాపానికి గురై ఆదివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో ఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య పిల్లలు ఉన్నారు.

## కదిరి రోటరీ క్లబ్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఎంజి రోడ్డు శ్రీ కన్యకా పరమేశ్వరి ధ్యాన మందిరం నందు ఆదివారం కదిరి రోటరీ క్లబ్ సాగర్ ఆస్పత్రి వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం నందు గ్యాస్ట్రిక్, న్యూరాలజీ, ఆర్థోపెడిక్ సంబంధించిన దాదాపు 180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సమస్యలు ఉన్నవారికి సాగర్ హాస్పిటల్ బెంగళూరు వైద్యం కోసం రెఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, డాక్టర్ జి.ఎం. సుముఖ, డాక్టర్ ప్రమోద్ , కె . మునీంద్ర వైద్య సూచనలు ఇచ్చారు. రోటరీ క్లబ్ కదిరి ప్రెసిడెంట్ తాయి నితిన్ మాట్లాడుతూ ముందస్తు వైద్య సూచనలు జబ్బు యొక్క తీవ్రతను తగ్గించి నయంచేయడానికి చాలా సులభంగా ఉంటుంది. ఇటువంటి వైద్య శిబిరాల వల్ల సకాలంలో జబ్బుల నివారణ ఆస్కారం ఉంటుందని వారు తెలియజేశారు. సెక్రటరీ నాగార్జున, సభ్యులు రాఘవేంద్ర, కిషోర్ రెడ్డి, డాక్టర్ మదన్, తాహెర్ వలి, రంజిత్, పృథ్వీరాజ్, డాక్టర్ బాబా ఫక్రుద్దీన్, గణేష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 7 మంది జూదరులు అరెస్ట్.. ఎస్ఐ గోపి

తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని వంగపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడు మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై గోపి తెలిపారు. మెసేజ్ తెలిపిన మేరకు.. బొంతపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో వెళ్లి దాడులు చేయడం జరిగిందన్నారు. పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద నుండి 46 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నామని అలాగే పేక ముక్కలు 52 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. పట్టుబడిన పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రజక డైరెక్టర్ రామాంజనేయులుకి అభినందనలు

తాడిపత్రి మేజర్ న్యూస్: ఎన్డీఏ కూటమిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియామకం అయినా సందర్భంగా రజక సంఘాల సభ్యులు రామాంజనేయులు కి ఆదివారం శుభాకాంక్షలు తెలియజేశారు. రామాంజనేయులు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పెద్దలు రజక డైరెక్టర్ గా నాకు అవకాశం కల్పించారు. పెద్దలు నిర్ణయించిన ప్రకారం అత్యంత వెనుకబాటుకు గురైన రజక సమాజానికి తోడుగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుజారి సుబ్బరాయుడు, నాగరాజు. ఎల్లనూరు శ్రీను, నాగ మునయ్య రామకృష్ణ. బాలిల్లు సుబ్బరాయుడు. రవి. గంగాధర. శ్రీనివాసులు రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ఈ రహదారిలో ఆదమరిస్తే అంతే సంగతులు..!





**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని కల్లుమడి నుండి గుమ్మేపల్లి వెళ్ళే రహదారిలో వాహనాదారులు అదమరిస్తే అంతే సంగతులు అన్నట్లు రహదారి తయారైందని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు గ్రామాల మధ్య వున్న రహదారి మొత్తం గుంతలు పడి చాలా అధ్వానంగా వుంది. దీనికి తోడుగా రహదారి మొత్తం రెండు వైపుల కంపచెట్లు రోడ్డును మూసివేస్తూ కప్పుకపోయ్యాయి. అందులోను రహదారిలోని ఓచోట బ్రిడ్జి వద్ద పెద్దగొయ్యి ఎర్పడింది.కనీసం బ్రిడ్జి వద్ద ఎర్పడిన గుంతకు ఎటువంటి చర్యలు చేపట్టక పోవడంతో వాహనదారులే కంపను అడ్డుగా పెట్టారు.ఏదైనా పొరపాటున బ్రిడ్జి వద్ద ఏర్పడిన గుంతలో పడితే ఇంకా అంతే సంగతులు అన్నట్లు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధులు తగు చర్యలు తీసుకొని వెంటనే రహదారికి ఉన్న కంపచెట్లను తొలగించడంతోపాటు రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చివేయాలని అలాగే బ్రిడ్జి వద్ద ఏర్పడిన గుంతకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కల్లుమడి,గుమ్మేపల్లి గ్రామస్తులు,వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## టిడిపి కార్యకర్త తల్లి మృతికి సంతాపం తెలిపిన పల్లె



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న టీడీపీ కార్యకర్త తలమర్ల శేఖర్ తల్లి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి అక్కడికి విచ్చేసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలు భౌతికాయానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. బాధలో ఉన్న ఆ కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధలో ఉన్న ఆ కుటుంబానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొంత ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రితో పాటు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అహుడా చైర్మన్ టీసీ వరుణ్‌ను కలిసిన జనసేన నాయకులు

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** అహుడా చైర్మన్ గా నియామితులైన జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆదివారం నగరంలోని ఆయన కార్యాలయంలో శింగనమల నియోజకవర్గం జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.చైర్మన్ వరుణ్ కలిసిన వారిలో జనసేన జిల్లా కార్యదర్శి చొప్పా చంద్రశేఖర్, శింగనమల నియోజకవర్గ నాయకులు సాకే మునీంద్ర, బుక్కరాయసముద్రం మండలనాయకులు ధనుంజయ, కామేష్ పాల్గొన్నారు.



## నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి

### – ఏఐవైఎఫ్ స్థూపం ఆవిష్కరణలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. లెనిన్ బాబు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూయస్ :** నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.లెనిన్‌బాబు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆదివారం నగర శివారులోని నవయుగ కాలనీలో ఏఐవైఎఫ్ స్థూపం ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా ఎన్.లెనిన్‌బాబు హాజరై ఆవిష్కరించారు. ఏఐవైఎఫ్ పతాకాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లెనిన్‌బాబు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో మోడీ ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని.విద్య ,వైద్యం, ఉపాధి ,భారత రాజ్యాంగ ప్రాథమిక హక్కులు గా గుర్తించినా విద్య వ్యాపారంగా మారిందని వైద్యం అందరికీ అందడంలేదని చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దొరకడం లేదని ఆరోపించారు వెనకబడిన జిల్లాలో పరిశ్రమల స్థాపన వల్లే నిరుద్యోగ సమస్యలు అధిగమిస్తారని. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిరుద్యోగ యువకులు అందరికీ నెలకి మూడు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారని అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్న సుమారు ఏడు సార్లు క్యాబినెట్ సమావేశాలు నిర్వహించిన నిరుద్యోగ సమస్య గురించి చర్చించలేదని నిరుద్యోగ భృతి పై విధివిధానాలు ప్రకటించలేదన్నారు.ఎటువంటి ఆంక్షలు లేకుండా నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలినీ. ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల పై శ్వేతా పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని,నల్ల ధనాన్ని వెనక్కి తీసుకువచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తానని యువతను, ప్రజలను ప్రధాని మోదీ మోసం చేశారని విమర్శించారు. ప్రైవేట్ పరిశ్రమలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నవయుగ కాలనీ శాఖ కార్యదర్శి రాజు ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్ మోహన్ కృష్ణ నాయకులు పాల్గొన్నారు.



# సత్యసాయిబాబా జయంతి వేడుకలకు పటిష్ట పోలీస్ భద్రత

## 18న జరిగే రథోత్సవం కార్యక్రమం సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి బాబా 99,జయంతి వేడుకల కు, విఐపి లు, వివిఐపీలు లు రానున్న నేపథ్యంలో, జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ఆధ్వర్యంలో ఇప్పటికే పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాట్ల చేపట్టారు. శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ తో కలిసి ఏర్పాట్ల పై పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్షించారు. ఈనెల 18 నుండి 24 వరకు జరుగునున్న శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకల కు వచ్చే వివిఐపి, వీఐపీలు, దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులు కోసం పోలీస్ శాఖ చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లు తదితర విషయాలపై ట్రస్టు, వారితో చర్చించారు. శ్రీ సత్య సాయి బాబా 99 వ జయంతి వేడుకలకు పోలీస్ శాఖ పరంగా ఇప్పటికే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ తెలిపారు. 18న రథోత్సవంతో ప్రారంభం కానున్న బాబా జయంతి వేడుకలు : 18న రథోత్సవం, 19న ఇంటర్నేషనల్ మహిళా దినోత్సవం, 20, 21న గ్లోబల్ కౌన్సిలింగ్ కార్యక్రమాలు, 22న కాన్వికేషన్ ( పూర్ణచంద్ర ఆడిటోరియంలో) జరుగుతాయని డి.ఎస్.పి గారు వెల్లడించారు. ఈ నెల 18న రథోత్సవ కార్యక్రమం జరుగుతున్న సందర్భంగా, సత్తెమ్మ గుడి నుండి గోపురం గేటు వరకు సాగే ఈ రథోత్సవ కార్యక్రమానికి ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా డైవర్షన్ చేశారు. ట్రాఫిక్ మళ్లింపులు : 18న జరిగే రథోత్సవ సందర్భంగా కొత్తచెరువు, అనంతపూరం, ధర్మవరం గోరంట్ల, బెంగళూరు వైపు నుండి వచ్చే వాహనాలన్నీ గణేష్ సర్కిల్ నుండి చిత్రావతి వైపు మళ్లింపులు చేపట్టడం జరిగిందని, అదేవిధంగా నల్లమాడ, కదిరి బుక్కపట్నం వైపు నుండి వచ్చే వాహనాలు కూడా చిత్రావతి వైపు నుండి గణేష్ సర్కిల్ మీదగా మళ్లించడం జరిగింది. 21 నుండి 23 వరకు : అనంతపురం , కొత్తచెరువు, బెంగళూరు గోరంట్ల,వైపు నుంచి వచ్చే వాహనాలన్నీ సూపర్ స్పెషాలిటీ నుండి బ్రాహ్మణపల్లి ఎనుములపల్లి చిత్రావతి వైపు ట్రాఫిక్ ట్రాఫిక్ డైవర్షన్ చేశారు. బాబా జయంతి వేడుకలకు వచ్చే భక్తులు సమీప ప్రాంతాల ప్రజలు అందరూ వీటిని గమనించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కమాండ్ కంట్రోల్ రూమ్ ను పోలీస్ సెక్యూరిటీ కార్యాలయంలో వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని, పోలీస్ చెక్పోస్టులు : ఆర్టీసీ బస్టాండ్ ,గణేష్ సర్కిల్, హరిత గేట్ ,వెస్ట్ గెట్, సత్తమ్మ గుడి, వద్ద ఏర్పాటు చేయడం జరిగింది. అవుట్ పోస్ట్ లు : హనుమాన్ టెంపుల్, ఎనుములపల్లి వద్ద ఔట్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు పోలీసులు చేపట్టారు. 14 ప్రత్యేక టీములు ఏర్పాటు : సత్య సాయి బాబా జయంతి వేడుకలకు దేశ విదేశాల నుండి పెద్ద ఎత్తున భక్తులు రానున్నారు. ఈ వేడుకల్లో అపరిచిత వ్యక్తుల నుండి ఎటువంటి చోరీలు పిట్ ప్యాకెట్లు దొంగతనాలు జరగకుండా 14 ప్రత్యేక పోలీస్ టీం లను ఏర్పాటు చేశారు.చేసినట్లు ఇప్పటికే ఈ వేడుకలకు తీసుకోవాల్సిన పోలీసులు పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని శ్రీ సత్యసాయిబాబా జయంతి వేడుకలను విజయవంతం చేసేందుకు ఇప్పటి నుండే ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా వేడుకలలో పాల్గొనేందుకు దేశ, విదేశాల నుండి భక్తాదులు ప్రజలు పాల్గొనే అవకాశం ఉంటుందని అందువల్ల ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా భద్రతాపరంగా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు డిఎస్పి తెలియజేశారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ వ్యక్తిగత అర్జీలు



లేపాక్షి, మేజర్ న్యూస్ : ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలలో మూడు సెంట్లు, పట్టణాలలో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తారని చెప్పిన హామీ నెరవేర్చాలని, అదేవిధంగా ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల నుంచి 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని పేదల ఇళ్ల నిర్మాణానికి ఇసుక, కంకర సిమెంటు, ఇనుము, ప్రభుత్వమే ఉచితంగా మంజూరు చేయాలని, గత ప్రభుత్వం నివాస యోగ్యానికి అనుకూలం కాని స్థలాలలో ఇళ్ల స్థలాలు ఇవ్వడం వల్ల అనేకమంది పేదలు ఇల్లు నిర్మించుకోలేని స్థితిలో ఉన్నారని, కాబట్టి కూటమి ప్రభుత్వం పేదలు కట్టబోయే స్థలాలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసి గృహ నిర్మాణాలు చేపట్టాలని, గత ప్రభుత్వ హయాంలో వైసిపి వేసిన లేఔట్లను మార్పు చేసి పేదలకు మూడు సెంట్ల స్థలాన్ని కేటాయించాలని కోరుతూ, పేదల ఇళ్ల స్థలాలు ఇళ్ల నిర్మాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 18వ తేదీన సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ సచివాలయాల వద్ద పెద్ద ఎత్తున వ్యక్తిగత అర్జీలు అందించి ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ఇప్పటికే పట్టణాల్లో ఒక సెంట్ స్థలం పట్టా ఉన్నవారు రెండు సెంట్ల స్థలం కొరకు, గ్రామాలలో ఒకటిన్నరసెంట్ పట్టా ఉన్నవారు మూడు సెంట్ల కొరకు దరఖాస్తులు చేయాలని, ఇళ్ల స్థలాలు లేని వారు కొత్తగా తమ వ్యక్తిగత అర్జీలతో ఆందోళన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు.

# వివాహానికి హాజరైన ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్ నాయకులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కూడేరు మండలం ఇప్పేరు గ్రామానికి చెందిన సర్దానప్ప, ప్రేమలత వివాహం ఆదివారం జిల్లా కేంద్రంలో యాదవ కళ్యాణమండపంలో జరిగింది. ఈ వివాహమున కు వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న,ఎం ఆర్ పి ఎస్, ఎం ఎస్ పి,ఉమ్మడి జిల్లాల కన్వీనర్ సామ్రా ట్ మధు, ఎమ్మార్పీఎస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు స్వతంత్రకుమారి,సునీత లక్ష్మీదేవి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి,సునీత నూతన వధువరులకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి ఎస్సీ సెల్ చిన్న జలాలపురం ఏర్రిస్వామి ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజనేయులు ,సమాచార హక్కుచట్టం వ్యవస్థాపకులు లాలూ నాయక్ ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు ఆదినారాయణ ,ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సిద్ధప్ప ,జగన్నాథ్ ,సంగప్ప, టీచర్ రామాంజనేయులు ,సాయి ,సుబ్రహ్మణ్యం, బాబావాలి ,తిరుపతయ్య తదితరులు ఉన్నారు.



# ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో కోన రోడ్డు సమీపం శ్రీ వివేకానంద ప్రైవేటు ఉన్నత పాఠశాల ఆవరణ యందు ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. మే ఐ హెల్ప్ యు వేడుకాపుర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి 103 మంది పాల్గొని పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ హాస్పిటల్ డాక్టర్ ప్రశాంత్ రెడ్డి, స్త్రీ వ్యాధి నిపుణులు గైనకాలజిస్ట్ డాక్టర్ లలిత దేవి పాల్గొని రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి మాత శ్రీ హాస్పిటల్ మేనేజర్ రాజశేఖర్, సిబ్బంది రాజేష్, ప్రసన్నకుమార్, సురేష్, విజయలక్ష్మి, యశోద, యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులు బండారు బాలకృష్ణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, చింతా నరసింహ, బడిగించల వేణు, సాకరే శంకరప్ప, సాకరే శ్రీనివాసులు, గాంధీజీ స్కూల్ రామ మోహన్, ఎద్దుల పుల్లయ్య, గుత్తి బ్రాంచ్ ప్రెసిడెంట్ కాయపాటి నరేష్ యాదవ్, పెద్దవడుగూరు బ్రాంచ్ ప్రెసిడెంట్ పర్లపాటి మహేంద్ర, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నాయకుడు గంగన్నకు ఘనంగా నివాళులు

లేపాక్షి, మేజర్ న్యూస్ : ఇటీవల అనారోగ్యంతో మరణించిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు గంగన్న పెద్దకర్మ కార్యక్రమానికి సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ నాయకులు మాట్లాడుతూ బతికున్నంత కాలం పార్టీ కోసం ఎంతో నిబద్ధతతో నీతి నిజాయితీగా పనిచేసిన వ్యక్తిగా మంచి గుర్తింపు పొందాడని, ఆయన అడుగు జాడలలో నడవాలని సిపిఐ కార్యకర్తలు ఉద్దేశించి సిపిఐ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా గర్ల్స్ కమిటి ఎన్నిక




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా గర్ల్స్ కమిటి ఎన్నిక సమావేశం ఆదివారం స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు పాల్గొన్నారు. సమావేశంలో అనంతపురం జిల్లా గర్ల్స్ కన్వీనర్‌గా రాధా జ్యోతి ,కో కన్వీనర్లుగా సాయిస్వరూప,శృతి సభ్యులుగా శృతి,వెన్నెల,అను,మంజుల,రోజా,రమ్యశ్రీ, చందన, మమత త్రివేణి,ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రాధా జ్యోతి సాయిస్వరూప శృతి మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని స్వాతంత్ర సంగ్రామంలో పోరాడినటువంటి విద్యార్థి సంఘంలో కన్వీనర్ గా కో కన్వీనర్ గా పని చేయడానికి అవకాశం కల్పించినందుకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా బాలికల పాఠశాల, కళాశాల విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ,జిల్లా సహాయ కార్యదర్శి చందు, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంజు ,ఉమా మహేష్ నగర నాయకులు తారక్ ,తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మీయ సదస్సును విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జిల్లా పర్యటనలో భాగంగా లలిత్ కళాపరిషత్‌లో జరిగిన ఉమ్మడి అనంతపురము జిల్లా మాదిగల ఆత్మీయ సదస్సుకు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఎంఎస్పీ జాతీయ నాయకులు కెబి మధు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం నగరంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఉమ్మడి అనంతపురము జిల్లాలోకి అడుగుపెట్టినప్పటికి ఎక్కడ చూసిన మాదిగలు, అనుబంధ సంఘాల కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు భారీగా తరలివచ్చి ఘనస్వాగతం పలికారని కొనియాడారు. సదస్సు విజయవంతం చేసిన పాత్రికేయులకు,పోలీసులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఓ. పెద్దన్న, మహిళా జిల్లా అధ్యక్షులు స్వతంత్ర కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట రామాంజి, చిన్న జలాలపురం ఎర్రిస్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.